

అలీ ఖమేనీ అంత్యక్రియలు ఇప్పటికీ జరగలేదు...

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక



రంగులు మార్చడంలో నరేంద్ర మోదీజీ అభినవ ఊసరవెల్లి

పచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 53 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, సోమవారం 20-04-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## పారదర్శకంగా ఉన్నాం
## ప్రజలకు వాస్తవాలు చేరవేయండి

- పార్టీ ముఖ్య నేతలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
- ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపు
- ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమం, అభివృద్ధిలో రాజీపడటం లేదు
- శిక్షణా తరగతులతో లీడర్-కేడర్ మధ్య భావోద్వేగ బంధం
- ఈ నెల 29న టీడీపీ నూతన కార్యవర్గం బాధ్యతల స్వీకరణ
- ప్రజలే ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలి: సీఎం




రాష్ట్ర ప్రభుత్వం పూర్తి పారదర్శకతతో పనిచేస్తోందని, ఈ వాస్తవాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, ప్రత్యర్థులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

## క్రమంగా కోలుకుంటున్నాను మీ అందరి ఆదరణకు కృతజ్ఞతలు



- హైదరాబాద్‌లో శనివారం నాడు సర్జరీ చేయించుకున్న పవన్ కల్యాణ్
- తన ఆరోగ్యం నిలకడగా ఉందని, క్రమంగా కోలుకుంటున్నానని వెల్లడి
- సందేశాలు పంపిన రాజకీయ, సినీ ప్రముఖులకు పేరుపేరునా కృతజ్ఞతలు
- అన్నయ్య చిరంజీవి, నాగబాబు పోస్టులకు భావోద్వేగంగా స్పందించిన పవన్
- మాజీ సీఎం జగన్ విషెస్‌కు సైతం ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపిన జనసేనాని

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తాను క్రమంగా - మిగతా 2 లో

## పవన్ కల్యాణ్ గారూ మీరు త్వరగా కోలుకోవాలి




- శస్త్రచికిత్స చేయించుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- ఆయన త్వరగా కోలుకోవాలంటూ ఆకాంక్షించిన జగన్
- సోషల్ మీడియా వేదికగా స్పందించిన మాజీ సీఎం
- హైదరాబాద్‌లో పవన్‌కు విజయవంతంగా ముగిసిన సర్జరీ

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ శనివారం సాయంత్రం శస్త్రచికిత్స చేయించుకున్న నేపథ్యంలో, వైసీపీ అధినేత,

## అమెరికాకు పాక్ ఆర్మీ చీఫ్ ఝలక్

- ఇరాన్‌తో రహస్య సైనిక ఒప్పందాలు!




- ఇరాన్‌తో అసీమ్ మునీర్ బంధం బలపరుస్తున్నారని వెల్లడి
- సంచలన నివేదిక విడుదల చేసిన అమెరికా ఇంటెలిజెన్స్
- ఇరాన్ నుంచి డ్రోన్లు, క్షిపణులు కొనేందుకు మునీర్ ప్రయత్నాలు
- తామిచ్చే నిధులు ఇరాన్‌కు చేరవచ్చని అమెరికా ఆందోళన
- టెహ్రాన్‌లో పనిచేసినప్పటి నుంచే మునీర్‌కు ఇరాన్‌తో రహస్య సంబంధాలు

పాకిస్థాన్ సైన్యాధ్యక్షుడు జనరల్ అసిమ్ మునీర్ వైఖరి అమెరికాలో తీవ్ర కలకలం రేపుతోంది. ఇరాన్‌తో ఆయనకున్న

## ఒప్పందానికి ఒప్పుకోకపోతే విధ్వంసమే

ఇరాన్‌కు ట్రంప్ తీవ్ర హెచ్చరిక!



- ఇరాన్‌లోని ప్రతి విద్యుత్ కేంద్రం, వంతెనను కూల్చేస్తామన్న అమెరికా
- సోమవారం ఇస్లామాబాద్‌లో ఇరు దేశాల మధ్య మరో విడత చర్చలు
- హర్మూజ్ జలసంధిలో కాల్పుల విరమణను ఇరాన్ ఉల్లంఘించిందని ఆరోపణ
- విఫలమైన గత చర్చల తర్వాత పశ్చిమాసియాలో పెరిగిన ఉద్రిక్తతలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్‌కు మరోసారి తీవ్రమైన హెచ్చరికలు జారీ చేశారు. అంగీకరించకపోతే - మిగతా 2 లో

## టీఎంసీ మహిళలకు ద్రోహం చేసింది

- అసెంబ్లీ ఎన్నికల్లో తప్పకుండా శిక్ష అనుభవిస్తుంది: మోదీ
- బంగాల్‌లో అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డ ప్రధాని నరేంద్ర మోదీ
- టీఎంసీ మహిళలకు ద్రోహం చేసిందని ఆరోపణలు
- అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా ఓటర్ల ఆగ్రహాన్ని టీఎంసీ ఎదుర్కోవాల్సి వస్తుందని ఫైర్




పార్లమెంట్‌లో రాజ్యాంగ 131వ సవరణ బిల్లు- 2026 ఆమోదాన్ని అడ్డుకోవడం ద్వారా తృణమూల్ కాంగ్రెస్ పార్టీ మహిళలకు ద్రోహం చేసిందని ప్రధాని నరేంద్ర మోదీ

## పవన్ కల్యాణ్ త్వరగా కోలుకోవాలి



- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ త్వరగా కోలుకోవాలని కేటీఆర్ ఆకాంక్ష
- సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాక్షేత్రంలోకి రావాలని కేటీఆర్ ట్వీట్
- హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స

ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ త్వరగా కోలుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆకాంక్షించారు. అనారోగ్యంతో - మిగతా 2 లో

# రైతులకు రేవంత్ సర్కార్ తీపి కబురు

- రేపే రైతు భరోసా రెండో విడత నిధులు విడుదల
- రైతులకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు చెప్పింది
- రెండో విడత రైతు భరోసా నిధుల విడుదలకు ముహూర్తం ఖరారైంది.
- ఈ నెల 20న అనగా రేపు సోమవారం సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులను విడుదల చేయనున్నారు.
- జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో సీఎం పాల్గొంటారు.
- ఈ వేదిక నుంచే కంప్యూటర్ బటన్ నొక్కి రైతుల ఖాతాల్లోకి నేరుగా నిధులను జమ చేయనున్నారు.




ఖాతాదారులకు భారీ ఊరట.. రూ. 15,000 నుంచి రూ. 30,000కు పెరగనున్న వేతన పరిమితి.. కేంద్రం కీలక నిర్ణయం..!!

రైతులకు రేవంత్ సర్కార్ తీపి కబురు.. రేపే రైతు భరోసా రెండో విడత నిధులు విడుదల రైతులకు రేవంత్ రెడ్డి సర్కార్ శుభవార్త

# పారదర్శకంగా ఉన్నాం.. ప్రజలకు వాస్తవాలు చేరవేయండి

**మొదటిపేజీ తరువాయి** – సంక్షేమం, అభివృద్ధి, ప్రభుత్వ సేవల విషయంలో తాము అనుసరిస్తున్న పారదర్శక విధానాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత నేతలపై ఉందని స్పష్టం చేశారు. అందుబాటులో ఉన్న పార్టీ ముఖ్య నేతలతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి, తాజా రాజకీయ పరిణామాలపై సమీక్షించారు. రాష్ట్రం ఆర్థికంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ, వాటిని ఒక్కొక్కటిగా అధిగమిస్తూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడకుండా ముందుకెళుతున్నామని చంద్రబాబు వివరించారు. ఈ కష్టాన్ని, ప్రభుత్వం పడుతున్న శ్రమను ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని సూచించారు. ప్రభుత్వంపైనా, కూటమి పార్టీలపైనా కొందరు పనిగట్టుకుని అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, వివిధ మార్గాల ద్వారా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే ప్రయత్నం చేస్తున్నారని, ఈ కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని స్పష్టం చేశారు. "ప్రజలకు వాస్తవాలు తెలిస్తే వారే విశ్లేషించుకుంటారు. పరిపాలనలో ప్రభుత్వం పడుతున్న కష్టాన్ని వారికి వివరిస్తే, ప్రత్యర్థుల కుట్రలను తిప్పికొట్టేలా ప్రజలే ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారతారు" అని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. గత ఎన్నికల్లో నాటి ప్రభుత్వం ఎన్ని అణచివేత చర్యలకు పాల్పడినా, ప్రజలు వాస్తవాలను గ్రహించి కూటమికి అద్భుతమైన విజయాన్ని అందించారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. వాస్తవాలను ప్రజలకు తెలియజేయడమే మన ప్రధాన బాధ్యత అని ఆయన అన్నారు. పార్టీలో నేతలకు, కార్యకర్తలకు మధ్య భావోద్వేగ బంధాన్ని బలోపేతం చేసేందుకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులు, 'కాఫీ కబుర్లు' వంటి కార్యక్రమాలు సత్ఫలితాలనిస్తున్నాయని చంద్రబాబు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ తరగతుల ద్వారా పార్టీ సిద్ధాంతాలను వివరించడంతో పాటు, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ఫీడ్‌బ్యాక్ తీసుకునే అవకాశం కలుగుతోందని తెలిపారు. పార్టీ కార్యకర్తల కుటుంబాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, వారి విద్య, వైద్యం, ఉపాధి కోసం 'ఎథిక్ ఎకనమిక్ ఎంపవర్‌మెంట్' అనే వ్యవస్థను సమగ్రంగా తీర్చిదిద్దుతున్నామని వెల్లడించారు. ఈ నెల 29వ తేదీన పార్టీ నూతన కార్యవర్గం బాధ్యతలు స్వీకరించనుందని, దీనికి సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయని నేతలు ముఖ్యమంత్రికి తెలియజేశారు. అలాగే, త్వరలో జరగనున్న మహానాడు నిర్వహణ కమిటీల ఏర్పాటుపైనా కసరత్తు చేస్తున్నట్టు సీఎంకు వివరించారు.

# క్రమంగా కోలుకుంటున్నాను మీ అందరి ఆదరణకు కృతజ్ఞతలు

**మొదటిపేజీ తరువాయి** – కోలుకుంటున్నానని వెల్లడించారు. ఇటీవల హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో శనివారం నాడు శస్త్రచికిత్స విజయవంతంగా జరిగింది. పవన్ కల్యాణ్ కొంతకాలంగా సైనసైటిస్ సమస్యతో బాధపడుతున్నట్టు తెలుస్తోంది. సర్జరీ విజయవంతమైన నేపథ్యంలో తన ఆరోగ్యం త్వరగా కుదుటపడాలని ఆకాంక్షించిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సినీ ప్రముఖులతో పాటు యావత్ ప్రజానీకానికి ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. పలువురు నేతల ట్వీట్లకు స్పందిస్తూ, తన ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిపై ఆయన సోదరుడు, మెగాస్టార్ చిరంజీవి ఎక్స్ వేదికగా స్పందించారు. "కల్యాణ్ బాబుకు వైద్య ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది. ప్రస్తుతం ఆయన క్షేమంగా, నిలకడగా కోలుకుంటున్నారు. వైద్యుల సూచన మేరకు, సాధారణ కార్యకలాపాల్లోకి తిరిగి రావడానికి సుమారు వారం రోజులు పట్టవచ్చు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మీ అందరి ప్రేమకు, ప్రార్థనలకు ధన్యవాదాలు" అని చిరంజీవి పేర్కొన్నారు. దీనికి పవన్ కల్యాణ్ స్పందిస్తూ, "ధన్యవాదాలు అన్నయ్య. మీ ప్రేమ, ఆశీస్సులు, నిరంతర సంరక్షణకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మీ మాటలు వెచ్చదనాన్ని, రక్షణను, బలాన్ని ఇస్తాయి. మీ ఆశీస్సులతో త్వరలోనే కోలుకుని తిరిగి ప్రజాసేవకు వస్తాను" అని బదులిచ్చారు. మరో సోదరుడు, జనసేన ఎమ్మెల్సీ నాగబాబు కూడా పవన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. "మన ప్రియతమ నాయకుడు పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స విజయవంతమైంది. ఆయన కొన్ని రోజులు విశ్రాంతి తీసుకుని, నూతన శక్తితో తిరిగి వస్తారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని మనమందరం ప్రార్థిద్దాం" అని పోస్ట్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి కూడా పవన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఎక్స్ లో పోస్ట్ చేశారు. దీనికి పవన్ స్పందిస్తూ, "నా ఆరోగ్యం, కోలుకోవడం కోసం మీరు తెలిపిన శుభాకాంక్షలకు ధన్యవాదాలు వైఎస్ జగన్ గారూ. నేను క్రమంగా కోలుకుంటున్నాను. మీ ఆదరణకు కృతజ్ఞుడను" అని బదులిచ్చారు. వీరితో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు, గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, భూపతిరాజు శ్రీనివాస వర్మ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, నారాయణ, అచ్చెన్నాయుడు, సత్యకుమార్ యాదవ్, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తదితరులు పవన్ కల్యాణ్ కోలుకోవాలం తమ సందేశాల్లో పేర్కొన్నారు. సినీ పరిశ్రమ నుంచి జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్, సాయి ధరమ్ తేజ్ వంటి ప్రముఖులు కూడా ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అందరి ప్రేమ, ఆప్యాయతలకు పవన్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం పవన్ కల్యాణ్ ఆరోగ్యం నిలకడగా ఉందని, పూర్తి విశ్రాంతి అనంతరం త్వరలోనే విధుల్లో చేరతారని జనసేన వర్గాలు తెలిపాయి.

# రైతులకు రేవంత్ సర్కార్ తీపి కబురు

**మొదటిపేజీ తరువాయి** – అందించింది. ఈ నెల 20న రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయనున్నట్లు తెలిపింది. తొలి విడత రైతు భరోసా నిధులను ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయగా.. రేపు సోమవారం రోజున రెండో విడత డబ్బులను రైతు అకౌంట్లలో వేయనున్నట్లు వెల్లడించింది. రెండవ విడతలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 45 లక్షల 11 వేల 947 మంది రైతులకు లబ్ధి కలగనుంది. రాష్ట్రంలోని రైతులు ఎప్పటి నుంచో రైతు భరోసా నిధుల కోసం ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే తొలి విడత రైతు భరోసా నిధులు విడుదల చేయగా.. తాజాగా రెండో విడత నిధులను రేపు రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఇక రైతు భరోసా రెండో విడతలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 45,11,947 మంది రైతులకు ప్రయోజనం కలగనుంది. ఈ విడతలో ఏకంగా రూ. 5,653 కోట్ల నిధులను అన్నదాతల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఇప్పటికే మార్చి 22వ తేదీన సిద్దిపేట జిల్లా నర్మెటలో జరిగిన బహిరంగ సభలో తొలి విడత రైతు భరోసా నిధులను 1.50 కోట్ల ఎకరాలకు సీఎం విడుదల చేశారు. ఆ సమయంలో రూ.3,590 కోట్లను రైతుల అకౌంట్లలో జమ చేశారు. రాష్ట్రంలోని సుమారు 73 లక్షల మంది రైతులు.. ఈ రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయంగా ఎకరాకు రూ.6 వేల చొప్పున అందుకుంటున్నారు. అయితే గత నెలలో విడుదల చేసిన తొలి విడత రైతు భరోసా పథకంలో భాగంగా ప్రతీ రైతుకు ఒక ఎకరా చొప్పున పెట్టుబడి సాయాన్ని అందించగా.. మిగిలిన సొమ్మును ప్రభుత్వం రేపు జమ చేయనుంది. అయితే ఈ రెండు విడతలే కాకుండా త్వరలోనే మరో విడతలో రైతు భరోసా నిధులను విడుదల చేసేందుకు సర్కార్ కసరత్తులు చేస్తోంది. వీలైనంత త్వరగా రైతుల అకౌంట్లలో డబ్బులు జమ చేసేలా అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. కొత్తగా పట్టా పాస్ పుస్తకాలు వచ్చిన రైతులకు కూడా రైతు భరోసా పథకాన్ని అమలు చేసి వారి అకౌంట్లలో డబ్బులు జమచేయనున్నట్లు ప్రభుత్వం ఇటీవలె వెల్లడించింది. అయితే కొత్త పాస్ బుక్కులు కలిగిన రైతులు సుమారు 85 వేల మంది ఉన్నారని వ్యవసాయ శాఖ అధికారులు వెల్లడించారు. వీరిలో ఇప్పటికే 62 వేల మంది ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.

# టీఎంసీ మహిళలకు ద్రోహం చేసింది

**మొదటిపేజీ తరువాయి** – ఆరోపించారు. బంగాల్‌లో అధికారంలో ఉన్న టీఎంసీని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలే శిక్షిస్తారని స్పష్టం చేశారు. మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ కాంగ్రెస్‌తో కుమ్మక్కై మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదాన్ని అడ్డుకుందని మండిపడ్డారు. పార్లమెంట్‌లోనూ, రాష్ట్ర అసెంబ్లీలలోనూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే లక్ష్యంతో రూపొందించిన ఈ బిల్లును టీఎంసీ మహిళా సాధికారతకు వ్యతిరేకమనే కారణంతో అడ్డుకుందని దుయ్యబట్టారు. బంగాల్‌లోని బిష్ణుపుర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఈ మేరకు మోదీ వ్యాఖ్యానించారు. "పార్లమెంట్‌లో టీఎంసీ మహిళలకు ఏ విధంగా ద్రోహం చేసిందో మనం చూశాం. మహిళా సాధికారతకు వ్యతిరేకం కాబట్టే రాజ్యాంగ 131వ సవరణ బిల్లు ఆమోదాన్ని అడ్డుకునేందుకు టీఎంసీ కాంగ్రెస్‌తో కలిసి కుట్ర పన్నింది. బీజేపీ గుర్తింపు అనేది మహిళా సాధికారతతోనూ, వారి భద్రత, రక్షణతోనూ ముడిపడి ఉంది. అందుకే దేశవ్యాప్తంగా ఉన్న మహిళలు బీజేపీపై తమ ఆశీస్సులను కురిపిస్తున్నారు. ఒక అభివృద్ధి చెందిన దేశ నిర్మాణంలో మహిళల పాత్ర విస్తృతం కావాలని, రాజకీయాల్లోకి మరింత మంది నారీమణులు రావాలని మేము కోరుకుంటున్నాం. కానీ రాష్ట్రంలోని సోదరీమణులకు, కుమార్తెలకు టీఎంసీ ఏ విధంగా ద్రోహం చేసిందో బంగాల్ ప్రజలు మరోసారి చూశారు. రాబోయే ఎన్నికల్లో మహిళా ఓటర్ల ఆగ్రహాన్ని అధికార పార్టీ ఎదుర్కోవాల్సి వస్తుంది. టీఎంసీకి మహిళా సాధికారత గానీ, నారీమణులకు రిజర్వేషన్లు గానీ వద్దు" అని మోదీ పేర్కొన్నారు.

### టీఎంసీ బుజ్జగింపు రాజకీయాలు చేస్తోంది : మోదీ

మహిళలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం నిరాకరిస్తూ టీఎంసీ బుజ్జగింపు రాజకీయాలు చేస్తోందని మోదీ ఆరోపించారు. చొరబాటుదారులకు లబ్ధి చేకూర్చడానికి ప్రతి చట్టాన్ని, ప్రతి నియమాన్ని టీఎంసీ ఉల్లంఘిస్తోందని, కానీ మహిళా సాధికారతను మాత్రం వ్యతిరేకిస్తుందని మండిపడ్డారు. అలాగే మత ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించడంలో టీఎంసీ నిమగ్నమైందని, అది రాజ్యాంగ స్ఫూర్తి గొంతునొక్కడమేనని విమర్శించారు. టీఎంసీ సర్కార్ ఏకంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును అవమానించిందని దుయ్యబట్టారు. గిరిజన వర్గాల సమస్యల పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. అధికార టీఎంసీకి చెందిన గూండాలు, సిండికేట్‌లకు మోదీ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఎన్నికలకు ముందు (ఏప్రిల్ 29లోపు) పోలీసుల ఎదుట లొంగిపోవడానికి వారికి ఒక చివరి అవకాశం ఇస్తున్నట్లు తెలిపారు. మే 4 తర్వాత ఎవరినీ వదిలిపెట్టేది లేదని అన్నారు.

### 'టీఎంసీ, కాంగ్రెస్ గిరిజన వ్యతిరేక పార్టీలు'

"గిరిజన వ్యతిరేక పార్టీ టీఎంసీ. ప్రపంచమంతా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును గౌరవిస్తోంది. కానీ గిరిజన వ్యతిరేక వైఖరి కలిగిన టీఎంసీ ఆమెను అవమానిస్తోంది. బంగాల్‌కు రాష్ట్రపతి వచ్చినప్పుడు, టీఎంసీ ఆమెను ఏ విధంగా అవమానించిందో దేశమంతా చూసింది. రాష్ట్రపతికి జరిగిన ఈ అవమానాన్ని బంగాల్ సోదరీమణులు ఎప్పటికీ మర్చిపోరు. టీఎంసీ, కాంగ్రెస్ రెండూ గిరిజన వ్యతిరేక పార్టీలే. అందుకే రాష్ట్రపతి ఎన్నికల్లో ద్రౌపదీ ముర్ముకు వ్యతిరేకంగా అభ్యర్థిని నిలబెట్టాయి. మరికొద్ది రోజుల్లో జరగబోయే బంగాల్ అసెంబ్లీ ఎన్నికలు చరిత్రాత్మకం కానున్నాయి. ఈ ఎన్నికల్లో ప్రజలు టీఎంసీని అంతం చేస్తారు. ఈ వాతావరణం, ఉత్సాహం, ప్రేమ నిర్మమ్ సర్కార్ (క్రూరమైన ప్రభుత్వం) పట్ల ప్రజలకు ఉన్న ఆగ్రహానికి ప్రతీక" అని మోదీ తెలిపారు. బంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత రేషన్‌తో పాటు మాతృ శక్తి భరోసా కార్డు ద్వారా ఏటా రూ. 36,000 ఆర్థిక సహాయం అందిస్తామని మోదీ తెలిపారు. మహిళలకు ఇళ్లు కట్టుకోవడానికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద రూ. 1.5 లక్షల వరకు ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించారు. మహిళల భద్రత, అభివృద్ధే బీజేపీకి అత్యంత ప్రాధాన్య అంశాలని చెప్పారు. పొరుగు రాష్ట్రాలైన అసోం, త్రిపుర, ఒడిశా, బిహార్‌లలోని బీజేపీ ప్రభుత్వాల పాలనలో మహిళలు పొందుతున్న ప్రయోజనాలను టీఎంసీ ప్రభుత్వ అవినీతి కారణంగా బంగాల్ మహిళలు పొందడం లేదన్నారు. బంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే పేదలకు అందే ఉచిత రేషన్‌ను దొంగిలించే సాహసం ఎవరూ చేయలేరని పేర్కొన్నారు. ఈ బంగాల్ ఎన్నికలు సరికొత్త చరిత్రను సృష్టించబోతున్నాయని స్పష్టం చేశారు. టీఎంసీ భయయుగం ముగియబోతోందన్నారు. బీజేపీ విశ్వాసయుగం ప్రారంభం కాబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# నా ప్రతినిధులు పాకిస్థాన్‌కు వెళ్తున్నారు.. ఈసారి బెట్టు చేస్తే వినాశనమే..!



ఇరాన్, అమెరికా మధ్య రెండో దఫా చర్చలపై ఉత్కంఠ కొనసాగుతోంది. తొలి దశ సమావేశం విఫలమవ్వడంతో పాటు హర్మూజ్ జలసంధి(ఎశీతీఎబఓ శ్‌తీఝఱ)ని ఇరాన్ మూసి వేసిన నేపథ్యంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (ఱశీఝఙ్రీఎ ఎతీబఎజూ) కీలక ప్రకటన చేశారు. ఇరాన్‌తో రెండోసారి చర్చలు జరిపేందుకు తాము సిద్ధమేనని పేర్కొన్న ట్రంప్ శాంతి చర్చల కోసం తన ప్రతినిధుల బృందం పాకిస్థాన్‌కు వెళ్తోందని వెల్లడించారు. ఆదివారం ట్రుత్ సోషల్ వేదికగా అమెరికా అధినేత 'మేము రెడీ.. మీ సంగతేంటీ. ఈసారి ఒప్పందం కుదరకుంటే వినాశనమే' అని ఇరాన్‌ను హెచ్చరించారు. పశ్చిమాసియాలో కాల్పుల విరమణ గడువు ముగుస్తున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మళ్లీ చర్చల ఊసెత్తారు. ఇస్లామాబాద్‌లో వారం క్రితం జరిపిన మొదటి విడత చర్చలు విఫలమవ్వడం, హర్మూజ్‌పై ఇరాన్ మళ్లీ ఆంక్షలు విధించడంతో ట్రంప్ మాట్లడుకుందాం రండి అని ఆహ్వానిస్తూనే బెట్టు చేశారంటే నాశనం చేస్తామని హెచ్చరించారు. 'హర్మూజ్ జలసంధిలో కాల్పులు జరపాలని శనివారం ఇరాన్ నిర్ణయించుకుంది. ఇది పూర్తిగా కాల్పుల విరమణ ఉల్లంఘన. ఫ్రాన్స్ నౌకలు లక్ష్యంగా కాల్పులు జరిపారు. ఇది మంచిది కాదు. నా ప్రత్యేక ప్రతినిధులు పాకిస్థాన్‌కు వెళ్తున్నారు. వారు రేపు సాయంత్రం ఇస్లామాబాద్ చేరుకుంటారు. అయితే.. ఇరాన్ తామ్ హర్మూజ్‌ను మూసేస్తామని ప్రకటించింది. కానీ, అంతకంటే ముందే మా యుద్ధ నౌకలు హర్మూజ్‌ను దిగ్బంధించాయి. ఇరాన్ తీరుతోనే రోజుకు 500 మిలియన్ డాలర్ల నష్టం వాటిల్లుతోంది. అమెరికాకు ఏమీ నష్టం లేదు. ఇప్పటికే చాలా నౌకలు టెక్సాస్, లూసీయానా, అలస్కా ప్రాంతాలకు చేరుకుంటున్నాయి. చర్చల కోసం నా ప్రత్యేక ప్రతినిధులు స్టీవ్ విట్‌కాఫ్, జేర్డ్ కుష్నర్ పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌కు వెళు_న్నారు. వారు రేపు(సోమవారం) సాయంత్రం అక్కడికి చేరుకుంటారు. ఈసారి మేము ఇరాన్‌కు ఆమోదయోగ్యమైన .. సహేతుకమైన డీల్ ఇస్తున్నాం. వారు అందుకు అంగీకరిస్తారని నేను ఆశిస్తున్నా. ఒకవేళ వారు అంగీకరించకుంటే ఇరాన్‌లోని విద్యుత్ కేంద్రాలు, బ్రిడ్జిలను అమెరికా నాశనం చేస్తాం. ఇకపై నేను మంచి వ్యక్తిలా ఉండను. ఐఆర్‌జీసీ ప్రతినిధులు త్వరగా మాతో అంగీకారానికి రావాలి. వారు గనుక మా ప్రతిపాదనల్ని తిరస్కరిస్తే.. ఇకపై జరిగింది, జరగబోయేది నేను చూసుకుంటా. ఇరాన్‌లో హత్యల యంత్రం శకం ముగిసే సమయం వచ్చేసింది' అని ట్రంప్ హెచ్చరించారు.

# పవన్ కల్యాణ్ గారూ... మీరు త్వరగా కోలుకోవాలి

**మొదటిపేజీ తరువాయి** – మాజీ ముఖ్యమంత్రి జగన్ స్పందించారు. పవన్ త్వరగా, సంపూర్ణంగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు. కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పవన్ కల్యాణ్ కు నిన్న హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో వైద్యులు శస్త్రచికిత్స నిర్వహించారు. ఈ సర్జరీ విజయవంతం అయిందని, ప్రస్తుతం ఆయన కోలుకుంటున్నారని తెలిసింది. ఈ క్రమంలో పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు, అభిమానులు ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగిరావాలని సోషల్ మీడియా వేదికగా ఆకాంక్షలు తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలోనే జగన్ కూడా స్పందించారు. "పవన్ కల్యాణ్ గారు శస్త్రచికిత్స అనంతరం త్వరగా, సంపూర్ణంగా కోలుకోవాలని ఆశిస్తున్నాను" అని తన పోస్టులో జగన్ పేర్కొన్నారు.

# అమెరికాకు పాక్ ఆర్మీ చీఫ్ ఝలక్

**మొదటిపేజీ తరువాయి** – పాత సంబంధాలు, ప్రస్తుత సైనిక ఒప్పందాలపై అమెరికా నిఘా వర్గాలు విడుదల చేసిన ఒక నివేదిక సంచలనంగా మారింది. పాక్ ఆర్మీ చీఫ్‌గా మునీర్ తీసుకుంటున్న నిర్ణయాలు అమెరికా ప్రయోజనాలకు గండి కొట్టేలా ఉన్నాయని ఆ నివేదిక హెచ్చరించింది. తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పాకిస్థాన్.. అమెరికా లేదా సౌదీ అరేబియా సాయం కోసం ఎదురుచూడకుండా ఇరాన్ వైపు మొగ్గు చూపడం వెనుక మునీర్ వ్యూహం ఉందని నివేదిక పేర్కొంది. ముఖ్యంగా ఇరాన్‌కు చెందిన అత్యాధునిక డ్రోన్లు, షహెద్ క్షిపణి వ్యవస్థలను పాక్ సైన్యంలోకి చేర్చుకునేందుకు ఆయన ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. గతంలో టెహ్రాన్‌లో పాక్ డిఫెన్స్ అటాచీగా పనిచేసినప్పటి నుంచే మునీర్‌కు ఇరాన్ సైనిక నాయకత్వంతో బలమైన సంబంధాలు ఉన్నాయని నివేదిక స్పష్టం చేసింది. ఈ పరిణామాలు వాషింగ్టన్‌ను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఉగ్రవాద వ్యతిరేక పోరాటం పేరుతో అమెరికా ఏటా పాకిస్థాన్‌కు భారీగా నిధులు అందిస్తోంది. ఇప్పుడు మునీర్ చర్యల వల్ల ఆ నిధులు పరోక్షంగా అమెరికా వ్యతిరేక దేశమైన ఇరాన్‌కు లేదా ఆ దేశ మద్దతున్న ఉగ్రసంస్థలకు చేరే ప్రమాదం ఉందని భయపడుతోంది. తన పాత పరిచయాలతో మునీర్ ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ (×=+జ)తో రహస్య సమావేశాలు జరుపుతున్నారని, దీనివల్ల పాక్ అణు రహస్యాలు ఇరాన్‌కు చేరే ప్రమాదం కూడా ఉందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మొత్తం మీద, జనరల్ మునీర్ వైఖరి పాకిస్థాన్‌ను అంతర్జాతీయంగా మరింత ఒంటరిని చేసే అవకాశం ఉందని, ఆయనపై అమెరికా కఠిన ఆంక్షలు విధించవచ్చని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. సౌదీని కాదని ఇరాన్‌కు ప్రాధాన్యం ఇవ్వడం గల్ఫ్ దేశాలతో పాక్ సంబంధాలను దెబ్బతీస్తుందని కూడా నివేదికలో పేర్కొన్నారు.

# ఒప్పందానికి ఒప్పుకోకపోతే విధ్వంసమే

**మొదటిపేజీ తరువాయి** – ఇరాన్‌లోని ప్రతి విద్యుత్ కేంద్రాన్ని, ప్రతి వంతెనను నాశనం చేస్తామని స్పష్టం చేశారు. అయితే, ఇదే సమయంలో ఇరు దేశాల మధ్య చర్చల కోసం రేపు (ఏప్రిల్ 20న) అమెరికా ప్రతినిధి బృందం పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌కు వెళ్లనుందని వెల్లడించారు. ఈ మేరకు ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ ఒక పోస్ట్ చేశారు. "మేం చాలా న్యాయమైన ఒప్పందాన్ని ప్రతిపాదిస్తున్నాం. దానికి వారు అంగీకరిస్తారని ఆశిస్తున్నాం. ఒకవేళ ఒప్పుకోకపోతే, ఇరాన్‌లోని ప్రతి విద్యుత్ కేంద్రాన్ని, ప్రతి వంతెనను అమెరికా కూల్చేస్తుంది. ఇకపై మంచిగా వ్యవహరించేది లేదు" అని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇరాన్ హంతక యంత్రాంగాన్ని అంతం చేసే సమయం వచ్చిందని, గత 47 ఏళ్లుగా ఇతర అధ్యక్షులు చేయలేని పనిని తాను చేస్తానని అన్నారు. గతంలో ఏప్రిల్ 11న ఇస్లామాబాద్‌లో పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో జరిగిన చర్చలు విఫలమయ్యాయి. ఇరాన్ అణు కార్యక్రమాన్ని నిలిపివేయాలని అమెరికా డిమాండ్ చేయగా, తమపై విధించిన ఆంక్షలు ఎత్తివేసి, స్తంభింపజేసిన ఆస్తులను విడుదల చేయాలని ఇరాన్ కోరింది. ఆ చర్చలు విఫలమవ్వడంతో హర్మూజ్ జలసంధిలో అమెరికా నావికాదళ దిగ్బంధనం విధించగా, దానికి ప్రతిగా ఇరాన్ ఆ జలసంధిని మూసివేసింది. కాగా, హర్మూజ్ జలసంధిలో ఇరాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని ట్రంప్ ఆదివారం ఆరోపించారు. ఫ్రాన్స్, బ్రిటన్‌కు చెందిన నౌకలపై ఇరాన్ కాల్పులు జరిపిందని తెలిపారు. జలసంధిని మూసివేయడం వల్ల ఇరాన్‌కే రోజుకు 500 మిలియన్ డాలర్ల నష్టం వాటిల్లుతుందని అన్నారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరిన నేపథ్యంలో సోమవారం జరగనున్న చర్చలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# పవన్ కల్యాణ్ త్వరగా కోలుకోవాలి

**మొదటిపేజీ తరువాయి** – ఆసుపత్రిలో చేరిన పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స జరిగిన నేపథ్యంలో కేటీఆర్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. గత కొంతకాలంగా ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న పవన్ కల్యాణ్.. శుక్రవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తుండగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయనను హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ఆయనకు శస్త్రచికిత్స నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న కేటీఆర్.. "పవన్ కల్యాణ్ గారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆశిస్తున్నాను" అని తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

# కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించడంలో వీటిలో ఏది సమర్థవంతంగా పనిచేస్తుంది..?



దేశంలో ప్రస్తుతం నిశ్శబ్ద మహమ్మారిగా పరిగణించబడుతున్న సమస్యలలో అధిక కొలెస్ట్రాల్ (డిస్లిపిడీమియా) ఒకటి. ఇది వృద్ధులకు మాత్రమే పరిమితం కాకుండా, పట్టణ యువతలో కూడా వేగంగా పెరుగుతోంది. స్టాటిన్స్ వంటి ఔషధాలు ప్రధాన చికిత్సగా ఉన్నప్పటికీ, చాలామంది సంప్రదాయ భారతీయ వంటింటి పదార్థాల వైపు మొగ్గుచూపుతున్నారు. ఇందులో ముఖ్యంగా బెండకాయ నీరు (శీనీఝ ఝ్‌వతీ), సొరకాయ రసం (శ్రీఝబనిఱ యబఱషవ) ఆరోగ్య టానిక్‌లుగా ప్రాచుర్యం పొందుతున్నాయి. ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేసినప్పటికీ, వీటి పని చేసే విధానం పూర్తిగా భిన్నంగా ఉంటుంది. ఈ టానిక్‌లను ఉపయోగించే సమయంలో పరిమాణం, సమయం, తీసుకునే విధానం వంటి అంశాలను తప్పనిసరిగా గమనించాలి. సరైన విధంగా తీసుకోకపోతే ప్రయోజనం తగ్గిపోవచ్చు లేదా కొన్ని సందర్భాల్లో దుష్ప్రభావాలు కలగవచ్చు.

### బెండకాయ నీరు, సొరకాయ జ్యూస్..

బెండకాయ నీరు (ూనీఝ ఔ్‌వతీ) గురించి చెప్పాలంటే, ఇందులో ఉండే జెల్‌లాంటి పదార్థం మ్యూసిలేజ్ ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఇది సొల్యూబుల్ ఫైబర్‌గా పనిచేస్తుంది. ఖాళీ కడుపుతో తీసుకున్నప్పుడు, ఈ ఫైబర్ జీర్ణవ్యవస్థలో బైల్ యాసిడ్స్‌తో కలుస్తుంది. బైల్ యాసిడ్స్ కొలెస్ట్రాల్‌తో తయారవుతాయి కాబట్టి, శరీరం కొత్తగా వాటిని తయారు చేయడానికి రక్తంలో ఉన్న ూణూ (చెడుకొలెస్ట్రాల్)ను ఉపయోగిస్తుంది. దీని వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. తాజా పరిశోధనల ప్రకారం, బెండకాయ వినియోగం మొత్తం కొలెస్ట్రాల్, ట్రైగ్లిసరైడ్స్‌ను తగ్గించడంలో సహాయపడుతుందని, అలాగే మంచి కొలెస్ట్రాల్ (ఎణూ)ను పెంచుతుందని గుర్తించారు. అదనంగా, ఇందులో ఉన్న పాలీఫినాల్స్ ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను తగ్గించి, ధమనుల్లో ప్లాక్ ఏర్పడకుండా సహాయపడతాయి. మరోవైపు, సొరకాయ రసం (ఝబనిఱ జీబఱషవ) వేరే విధంగా పనిచేస్తుంది. ఇందులో సాపోనిన్స్, టెర్పెనాయిడ్స్ వంటి బయోయాక్టివ్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి శరీరంలో కొలెస్ట్రాల్ తయారీలో భాగమైన ఎంజైమ్స్‌ను అడ్డుకుంటాయి. రోజూ సుమారు 200 మిల్లీలీటర్ల తాజా సొరకాయ రసం తీసుకున్న వారిలో 90 రోజుల తర్వాత ట్రైగ్లిసరైడ్స్ స్థాయిలు గణనీయంగా తగ్గినట్లు పరిశోధనలు సూచిస్తున్నాయి. అదనంగా, ఇది సహజ డయురెటిక్‌గా పనిచేసి రక్తపోటు నియంత్రణలో కూడా సహాయపడుతుంది.

### ఏది ఉత్తమంగా పనిచేస్తుంది..?

ఈ రెండు టానిక్‌ల మధ్య ప్రధాన తేడా వాటి పని విధానంలోనే ఉంది. బెండకాయ నీరు సొల్యూబుల్ ఫైబర్ ద్వారా కొలెస్ట్రాల్‌ను శరీరం నుంచి బయటకు పంపడంలో సహాయపడితే, సొరకాయ రసం శరీరంలో కొలెస్ట్రాల్ తయారీ ప్రక్రియను తగ్గిస్తుంది. బెండకాయ నీరు ముఖ్యంగా అధిక ూణూ ఉన్నవారికి, అలాగే రక్తంలో చక్కెర నియంత్రణ అవసరమైన వారికి అనుకూలంగా ఉంటుంది. సొరకాయ రసం అధిక ట్రైగ్లిసరైడ్స్ లేదా రక్తపోటు ఉన్నవారికి ఉపయోగపడుతుంది. అయితే, భద్రత విషయంలో కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి. బెండకాయలో ఆక్సలేట్స్ అధికంగా ఉండటం వల్ల కిడ్నీ రాళ్లు వచ్చే అవకాశం ఉన్నవారు డాక్టర్‌ను సంప్రదించాలి. సొరకాయ రసం తయారు చేసే ముందు దాని రుచి తప్పనిసరిగా పరీక్షించాలి. చేదుగా ఉంటే వెంటనే పారేయాలి, ఎందుకంటే అలాంటి సొరకాయలో కుకుర్బిటాసిన్స్ అనే విషపదార్థాలు ఉండే అవకాశం ఉంది. ఇవి వాంతులు, కడుపు నొప్పి, తీవ్రమైన అంతర్గత రక్తస్రావం కలిగించవచ్చు. ఈ రెండు పానీయాలు ఆరోగ్యానికి మేలు చేసినప్పటికీ, వాటిని సరైన విధంగా, పరిమితంగా మాత్రమే తీసుకోవాలి. ముఖ్యంగా, ఏదైనా కొత్త ఆహారాన్ని రోజువారీ అలవాటుగా మార్చుకునే ముందు పోషకాహార నిపుణుడు లేదా వైద్యుడి సలహా తీసుకోవడం ఉత్తమం.

అఖండ భూమి

సోమవారం 20 - 04 - 2026

## నియో ఐజన్ ఐ కేర్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు




**ఆలేరు ఏప్రిల్ 19.(అఖండభూమి న్యూస్):** నియో ఐజన్ ఐ కేర్ కేంద్రం హబ్సిగూడ ఆధ్వర్యంలో ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలోని రైతు వేదికలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఎస్ మౌనిక మాట్లాడుతూ ఈ శిబిరం ద్వారా ఉచిత శస్త్ర చికిత్స అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ మేనేజర్లు కార్తీక్, ఉపేందర్, విద్య సిబ్బంది మహమ్మద్ కాయుద్దిన్, అనుష, స్వామి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ విశ్వవిద్యాలయం

## పాలకమండలి సభ్యునిగా ఘాజీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19 (అఖండ భూమి న్యూస్):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మొహమ్మద్ ఘాజీకి తెలంగాణ విశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యునిగా నియామకం చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కి కృతజ్ఞతలుతెలిపారు. తెలంగాణ విశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యునిగా నియమితులైన మొహమ్మద్ ఘాజీ, తెలంగాణ ప్రభుత్వ బీసీ, ఎస్సీ, ఎస్టీ వ్యవహారాల సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ ని ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తనపై విశ్వాసం ఉంచి ఈ కీలక బాధ్యతను అప్పగించేందుకు సహకరించిన షబ్బీర్ అలీ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ అవకాశం తనకు గొప్ప బాధ్యతగా భావిస్తూ, విశ్వవిద్యాలయ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని పేర్కొన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ ఘాజీని అభినందిస్తూ, ఆయనకు ఆశీస్సులు అందించారు. తెలంగాణ విశ్వవిద్యాలయాన్ని జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తీసుకురావడంతో పాటు విద్యా వ్యవస్థను పటిష్టం చేసే దిశగా పనిచేయాలని మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యావేత్తలు, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఐరేణి సందీప్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గంప ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## పలు కార్యక్రమాలలో పాల్గొన్న బిక్షమ్మయ్య





**ఆలేరు ఏప్రిల్ 19. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ఆబిద్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని నిమ్మ నగర్ లో పోచమ్మ అమ్మవారి ఉత్సవాలలో భాగంగా ఆదివారం నాడు ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అమరావతి రామచంద్రారెడ్డి, యువజన నాయకులు రాజు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆత్మకూర్జయం మండలంలోని పల్లెర్ల గ్రామానికి చెందిన సోలిపేట ముత్యంరెడ్డి పితృమూర్తి ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న ఆయన ముత్యంరెడ్డి నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, నాయకులు కోరే బిక్షపతి, మాజీ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి, మృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## దళిత ఉద్యమ నాయకులు కత్తి పద్మారావును పరామర్శించిన మంద కృష్ణ







**హైదరాబాద్ ఏప్రిల్ 19. (అఖండభూమి న్యూస్):** దళిత ఉద్యమ నాయకులు, దళిత మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు, కవి, రచయిత డాక్టర్ కత్తి పద్మారావు ఇటీవల శాస్త్ర చికిత్స చేయించుకుని హైదరాబాదులోని నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ ఆదివారం నాడు పద్మారావు నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సుదీర్ఘకాలంగా ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం పనిచేస్తున్న నాయకుడి ఆరోగ్యం ఇబ్బంది కరెంట్ కావడం బాధాకరమని అన్నారు. అయినప్పటికీ పద్మారావు దృఢ సంకల్పంతో ప్రజాసేవలో పాల్గొనడానికి కోలుకోవడం సంతోషకరమని అన్నారు. ఆయన త్వరగా కోలుకొని తిరిగి ప్రజా ఉద్యమాలలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కత్తి పద్మారావు మందకృష్ణ మాదిగకు భారత రాజ్యాంగం పుస్తకాన్ని బహుకరించారు. పద్మారావు కుమారుడు చేతన్ మందకృష్ణకు సాదరంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గోవిందు నరేష్ మాదిగ, ఎం ఈ ఎఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ భిక్షాలు మాదిగ, టీవీ నరసింహా మాదిగ, ఇటుక శ్రీ కిషన్ మాదిగ, ప్రకాశం జిల్లా ఉద్యమ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సంగమేశ్వర్ లో ఇందిరమ్మ గృహప్రవేశం కు నూతన వస్త్రాలు అందించిన కాంగ్రెస్ నాయకులు





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 19 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం సంగమేశ్వర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి బట్ట స్రవంతి, మధు , మన్నే లావణ్య, నరేష్ ల గృహప్రవేశం చేశారు. నూతనంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి గృహప్రవేశం చేసిన సంగమేశ్వర గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పట్టువస్త్రాలు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, సంగమేశ్వర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని ప్రభాకర్ రెడ్డి, దోమకొండ మండల మాజీ వైస్ ఎంపీపీ పుట్ట బాపు రెడ్డి, నీల నర్సింలు, నీల పోచవ్వ,సడుగు సిద్ధ రాములు, శీలం అశోక్, బట్ట మనోహర్, చాకలి రాము, బట్ట స్వామి, కొమ్ముదశరథం, బట్ట చిన్న స్వామి, బట్ట చంద్రబాబు కాంగ్రెస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఈ నెల 22వ తేదీ నుంచి కేదార్నాథ్ ధామ్ కు హెలికాప్టర్ సేవలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19 (అఖండ భూమి న్యూస్):** ఉత్తరాఖండ్లోని కేదార్నాథ్ ధామ్ యాత్ర కోసం హెలికాప్టర్ సేవలు ఏప్రిల్ 22 నుండి ప్రారంభం కానున్నాయి. ఇందుకోసం ఉత్తరాఖండ్ పౌర విమానయాన అభివృద్ధి ప్రాధికార సంస్థ మొత్తం ఎనిమిది సంస్థలకు అనుమతులు మంజూరు చేసింది. భక్తుల సౌకర్యార్థం గుప్తకాశి, ఫాటా, సెర్సి హెలిప్యాడ్ నుండి ఈ సేవలు అందుబాటులో ఉంటాయి.యాత్రకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని అధికారులు వెల్లడించారు.

# బీజేపీకి మహిళా బిల్లుపై చిత్తశుద్ధి లేదు

*మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నీలం ఆరోపణ....*



**ఆలేరు ఏప్రిల్ 19.(అఖండభూమి న్యూస్):** భారతీయ జనతా పార్టీకి మహిళా బిల్లు పట్ల చిత్తశుద్ధి లేదు అని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మా వెంకటస్వామి అన్నారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఆమె అఖండ భూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని మహిళా వ్యతిరేక పార్టీగా బిజెపి చిత్రీకరిస్తూ పార్లమెంటులో మహిళ రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్నది బిజెపి అని ఆరోపించారు. బిజెపి చేస్తున్న అసత్య, దురుద్దేశ పూరిత ప్రచారాన్ని ఆమె ఈ సందర్భంగా తిరిగి కొట్టారు. ప్రతాప్ రేవ్ గతంలో ఏమి చేయలేని బిజెపి వాళ్లు, మణిపూర్ లో మహిళలను నగ్నంగా ఊరేగిస్తే చేతకాని నిస్సహాయ స్థితిలో ఉన్న బిజెపి ప్రభుత్వం, మహిళా రేంజర్లను లైంగికంగా వేధిస్తే కనీసం చర్యలు తీసుకోలేని చేతకాని బిజెపి ప్రభుత్వం స్త్రీ జనరోద్ధరణ కోసమే మేము ఉన్నామని గొప్పలు చెప్పుకోవడం వారి అజ్ఞానానికి, అవి వివేకానికి నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ మహిళా వ్యతిరేక పార్టీ అని పార్లమెంటులో మహిళ రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్నది ముమ్మాటికి బిజెపి అని స్పష్టం చేశారు. దేశ ప్రజలను తప్పుదోవ పట్టించే దురుద్దేశంతో బిజెపి శ్రేణులు చేస్తున్న అసత్య ప్రచారాలను మహిళా కాంగ్రెస్ శ్రేణులు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో 2023లోనే ఏకగ్రీవంగా బిజెపి ప్రభుత్వం ఆమోదించిందని గుర్తు చేశారు. మనుధర్మం పేరుతో మహిళలను వంటిల్లు కుందేలును చేసేందుకు మరోసారి లోక్సభలో బిల్లు ప్రవేశపెడితే విఫలం కావడానికి ప్రధాన కారకులు బిజెపి ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ ముసుగులో దేశవ్యాప్తంగా పార్లమెంట్, రాష్ట్ర శాసనసభ స్థానాల సంఖ్యను పెంచడానికి, నియోజకవర్గాల పునర్విభజన చేపట్టడానికి చేసిన ప్రయత్నమే తప్ప మహిళా రిజర్వేషన్ బిల్లు పట్ల బిజెపికి చిత్తశుద్ధి లేదని అన్నారు. రాజ్యాంగ 131 వ సవరణ బిల్లు పని ప్రకటిస్తూ మహిళా రిజర్వేషన్ నూతన బిల్లును తీసుకు రావలసిన అవసరం లేదని చెప్పారు. మహిళా రిజర్వేషన్ పేరుతో మళ్లీ అధికారంలోకి రావడానికి బీజేపీ ప్రభుత్వం పన్నుతున్న కుట్రలను ఈ సందర్భంగా ఆమె తిప్పి కొట్టారు. బిజెపి పార్టీ భేషరతుగా మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. యూపీఏ హయాంలో చేపట్టినటువంటి మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయడానికి, మేము బిల్లు పెడుతున్నాం ఏ పార్టీ వారు సహకరించడం లేదని బిజెపి ప్రభుత్వం ప్రకటించడం సిగ్గుచేటని అన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా పార్లమెంటు, శాసనసభ స్థానాల సంఖ్య ఆధారంగానే మహిళా రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్లను నియోజకవర్గాల పునర్విభజనతో ముడిపెట్టడాన్ని ఆమె తప్పు పట్టారు. లోక్సభ స్థానాల సంఖ్యను పెంచే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకించారు. ఇటువంటి చర్యలు చిన్న రాష్ట్రాలను తీవ్రమైన ప్రతికూలతలోకి నెట్టివేస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ సమాఖ్య స్వరూపాన్ని ఈ విధానాలు దెబ్బతీస్తాయని చెప్పారు. ఈ ప్రక్రియను ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తూ, అంశాన్ని కేవలం ప్రచార సాధనంగా వాడుకుంటూ, బిజెపి తన చీకటి రాజకీయ ఎజెండాను అమలు చేస్తోందని ఆరోపించారు. రాజకీయ అవసరాల కోసం, రాజకీయ ఎత్తుగడల కోసం మహిళను అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయాలనుకుంటే బిజెపికి భవిష్యత్తులో మహిళల నుండి ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు....

# మురుగునీరు రోడ్డుపై ప్రవహించి, గుంతల మయంగా మారుతున్న పట్టించుకోని అధికారులు, పాలకులు

*వెంటనే గుంతలను పూడ్చి, మురుగునీరును క్రమబద్ధీకరించాలి....*

*సిపిఎం మండల కార్యదర్శి ఆంజనేయులు డిమాండ్....*

**మోట కొండూరు ఏప్రిల్ 19. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై మురుగునీరు ప్రవహించడంతో ప్రధాన రహదారి గుంతలమయమై, ప్రజలు, ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారని సిపిఎం మండల కార్యదర్శి కొల్లూరు ఆంజనేయులు అన్నారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ నాయకులతో కలిసి మురుగు కాలువ నీరు ప్రవహించే ప్రాంతాన్ని సందర్శించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఇబ్బందులను సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. వెంటనే అంతర్గత మురుగు కాలువ నిర్మాణం పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. పట్టణంలో అనేక ప్రాంతాలలో అంతర్గత మురుగు కాలువల నిర్మాణం లేకపోవడం వలన నివాసాలలోని ఇంకుడు గుంతలు నిండి, మురుగు కాలువలు రోడ్లపైకి ప్రవహిస్తున్నాయని చెప్పారు. నివాసాలలోని మురుగునీరు రోడ్లపైకి రావడంతో నిత్యం మండల కేంద్రానికి వస్తున్న వివిధ గ్రామాల వాహనదారులు, ప్రజలు, పాదాచారులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే రోడ్లపై ఏర్పడిన గుంతల ప్రాంతంలో దోమలు, ఈగలకు నివాసాలుగా మారుతున్నాయని చెప్పారు. ఆ దోమలు, ఈగల ద్వారా విష జ్వరాలు ప్రజ్వరిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే మురుగునీరు సాఫీగా నిర్ణీత ప్రదేశానికి వెళ్లేందుకు అంతర్గత మురుగు కాలువల నిర్మాణం చేపట్టాలని సూచించారు. పట్టణంలో మౌలిక వసతులను ఏర్పాటు చేసి, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులు, ప్రజా ప్రతినిధుల పై ఉందని గుర్తు చేశారు. బస్టాండ్ ఆవరణలో నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్లలో వెంటనే మౌలిక వసతులు కల్పించి, ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు వడ్డెబోయిన మహేందర్, పట్టణ సహాయ కార్యదర్శి చెరుకు అనిల్, నాయకులు తాడబోయిన కిష్టయ్య, సంగు రాణి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.....



# జర్నలిస్టులకు ఆరోగ్య సేవలు అందిస్తా

*శ్రీలక్ష్మి ఆస్పత్రి ఎండి డాక్టర్ శ్రావణ్ కుమార్..*

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 19 (అఖండ భూమి న్యూస్):** జర్నలిస్టులకు ఆరోగ్య సేవలు అందిస్తానని శ్రీలక్ష్మి హాస్పిటల్ ఎం.డి.డాక్టర్ శ్రావణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం కామారెడ్డి పట్టణ కేంద్రంలోని లిమ్రా ఫంక్షన్ హాలులో జర్నలిస్టులకు ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆస్పత్రి ఆరు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన కామారెడ్డిలో ని జర్నలిస్టుల కోసం ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీపీ, షుగర్ పరీక్షలు చేసి అవసరం ఉన్న వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో ఉంటుందని తెలిపారు. సమాజాన్ని గుణాత్మకంగా తీర్చిదిద్దడం కోసం నిత్యం కృషి చేస్తుంటారని పేర్కొన్నారు. కాగా తన వంతుగా జర్నలిస్టులకు ఆరోగ్య సేవలు అందించడానికి ఎల్లవేళలా సహకరిస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కాగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కామారెడ్డి కాంగ్రెస్ పట్టణ అద్యక్షుడు పండ్ల రాజు, అధికార ప్రతినిధి గంగాధర్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పండ్ల రాజు మాట్లాడారు. జర్నలిస్టులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం ఎంతో అభినందనీయమని తెలిపారు. సమాజం కోసం పని చేసే వారి ఆరోగ్యం పట్ల ఆలోచించి వైద్య సేవలు అందించిన డాక్టర్ శ్రావణ్ కుమార్ ను అభినందించారు. ఈ రోజుల్లో జర్నలిస్టులు అనేక ఒత్తిళ్లతో కూడిన జీవితాలను అనుభవిస్తున్నారని సరైన వేతనాలు లేకపోయినా సమాజం కోసం కృషి చేస్తారని తెలిపారు. అటువంటి వారికి అండగా నిలవడం ఎంతో అభినందనీయమని వివరించారు. భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తే తాము అండగా ఉంటామని తెలిపారు. దవాఖానాలు అంటేనే సామాన్య ప్రజలు సైతం భయపడేలా వైద్యం ఖరీదు అయిపోయిందని అలా కాకుండా మానవీయ కోణంలో ఆలోచించే వైద్యులు మరెంతో మంది ముందుకు రావాల్సిన అవసరం ఉందని పలువురు జర్నలిస్టు సంఘ ప్రతినిధులు తెలిపారు. కామారెడ్డిలో వైద్య రంగంలో విశేష కృషి చేసిన వారు ఉండేవారని వారిని సామాన్య ప్రజలు ఇప్పటికీ నిత్యం తలుచుకుంటారని తెలిపారు. అంతటి సామాజిక కోణంలో సేవ చేసిన కామారెడ్డి గడ్డకు ఉందన్నారు. సమాజం కోసం వివిధ రంగాలలో కృషి చేసే వారిని గుర్తించి స్వచ్ఛందంగా ఇలా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం ద్వారా ఎంతో మందికి ఆరోగ్యాలను కాపాడిన వారం అవుతామని తెలిపారు. జర్నలిస్టుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆరోగ్య శిబిరం నిర్వహించిన డాక్టర్ శ్రావణ్ కుమార్ కు జర్నలిస్టు సంఘ ప్రతినిధులు రంజిత్, రాజేంద్రనాథ్ లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు నక్క సిద్దిరాములు, వెంకటేష్, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.




# లిల్లీపుట్ కు స్టేట్ లెవెల్ లీడ్ జోనల్లో ఉత్తమ శిక్ష అవార్డు

*4 వేల స్కూల్స్ లో ఎంపికైన లిల్లీపుట్..*

*అవార్డు రావడం సంతోషంగాను-గర్వం గాను ఉంది..*

*లిల్లీపుట్ కరస్పాండెంట్ రామకృష్ణ..*

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఏప్రిల్ 19 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణం యోగేశ్వర కాలనీలోని లిల్లీపుట్ పాఠశాల విద్యార్థులకు విద్యాభ్యాసం లోనే కాకుండా ఆటపాటలను నేర్పుతూ, విద్యార్థులను క్రమశిక్షణ నేర్పుతూ, ప్రతి పండుగను గుర్తుంచుకునేలా ఘనంగా నిర్వహిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల మన్ననలతో పాటు, విద్యాశాఖ అధికారుల మన్ననలు పొందుతూ లిల్లీపుట్ ద బెస్ట్ స్కూల్ గా రాష్ట్రంలోనే పేరును సంపాదించుకుంది. విద్యార్థులకు చదువు నేర్పించడం ఒక ఎత్తు అయితే, విద్యార్థికి తగ్గట్లు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యను నేర్పించడం గొప్ప విషయమని, విద్యార్థులకు చదువును నేర్పించడంతోపాటు ఆట పాటలను సైతం నేర్పించడం ఒక్క లిల్లీపుట్ పాఠశాల కే సాధ్యమని విద్యార్థుల తల్లిదండ్రులు చెప్పుకోవడం కొస మెరుపు. పాఠశాల ప్రిన్సిపల్ రామకృష్ణ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. రామకృష్ణకు ప్రిన్సిపాల్ దాసు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు సహకరించడంతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని కరస్పాండెంట్ రామకృష్ణ తెలిపారు. హైదరాబాద్ నోవాటెల్ హోటల్ లో జరిగిన లీడ్ శిక్ష అవార్డు ఫంక్షన్లో దాదాపు 4 వేల స్కూల్స్ పాల్గొనగా అందులో లిల్లీపుట్ పాఠశాల స్టేట్ లెవెల్స్ లీడ్ జోనల్ లెవెల్ లో ఉత్తము శిక్ష అవార్డు రావడం సంతోషంగాను, గర్వంగాను ఉందని రామకృష్ణ తెలిపారు. తమ పాఠశాలలోని పాఠ్య ప్రణాళిక, విద్య బోధన విద్యార్థుల ఫలితాల ఆధారంగా తమ పాఠశాలను నేషనల్ శిక్ష అవార్డు రావడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. లీడ్ కోఆర్డినేటర్ మీనా మాట్లాడుతూ ప్రస్తుత సమాజానికి తగ్గట్టుగా లిల్లీపుట్ పాఠశాల పాఠ్య ప్రణాళిక రూపొందించారని, ఈ అవార్డు రావడానికి ప్రతి ఒక్క ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థుల పాత్ర, ముఖ్యంగా తల్లిదండ్రుల పాత్ర ఎంతో గానో ఉందన్నారు.ప్రిన్సిపాల్ దాసు మాట్లాడుతూ లిల్లీపుట్ పాఠశాలలో డిజిటల్ ద్వారా పాఠ్యాంశా బోధన జరుగుతుందని, దాని ద్వారా విద్యార్థులు సులువుగా అర్థం చేసుకుంటున్నారన్నారు, ఈ అవార్డు రావడానికి కారణమైన విద్యార్థుల తల్లిదండ్రులకు, లిల్లీపుట్ పాఠశాల సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.





## పిరమిడ్ స్పిచ్యువల్ సొసైటీస్ మెగా శాఖహర కార్యక్రమంలో టీపీపీసీ స్టేట్ జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 19 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి పట్టణ కేంద్ర టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి గారికి పిరమిడ్ స్పిచ్యువల్ వారు మెహర్ బాబా ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన,మందితో సామూహిక మెడిటేషన్ (ధ్యానం) కామారెడ్డి జిల్లా కేంద్రంలో మెహర్ బాబా ఫంక్షన్ హాల్ లో ఆదివారం మెడిటేషన్ భగవద్గీత పై కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి హాజర ఈ సందర్భంగా మాట్లాడారు. ధ్యానమంటే శ్వాస మీద ధ్యాస, ధ్యానం సర్వరోగ నివారిణి ధ్యానం సకల భోగ కారిని ధ్యానం సత్య జ్ఞాన ప్రసాదిని కార్యక్రమం మొత్తం కూడా మెడిటేషన్ అండ్ భగవద్గీత గురించి మాత్రమే ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో, పి ఎస్ ఎస్ ఎం అధ్యక్షులు కాముని జ్ఞానేశ్వర్ , నిమ్మ భూమిరెడ్డి ,బొల్లు చంద్రశేఖర్, సుదర్శన్ ,రామకృష్ణ ప్రేమ్ సాగర్, భక్త బృందం ఉన్నారు. కామారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్, గడ్డమీది మహేష్, భూపతి, కాంగ్రెస్ యూత్ నాయకులు, రాజశేఖర్, నిరంజన్, కోటేశ్వర్, పండు శ్రీకాంత్, శశి. రాహుల్ ఉన్నారు.

## మరేం చేయాలి?



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 19 (అఖండ భూమి న్యూస్):** సాగునీటి చెరువులు ఏపీలో 40 వేలకు పైగా ఉన్నాయి. వాటిలో సుమారు 225 టీఎంసీల నీరు నిల్వ చేయవ చ్చని అంచనా. తెలంగాణలో దాదాపు 42వేలకు పైగా చెరువులు కనిపిస్తాయి.వాటిలో సుమారు 250 టీఎంసీలకు పైగా నీరు నిల్వ చేయవచ్చని తెలుస్తోంది. రెండు రాష్ట్రాల్లో మంచినీటి చెరువులు, ఊరచెరువులు, కోనేరులు వంటివెన్నో ఉన్నాయి. వీటిలో పూర్తి సామర్థ్యంతో నీరు నిండేలా పూడిక తీయాలి. చెరువులను అలా బాగుచేసుకుంటే, దాదాపు పోలవరం లేదా శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో పట్టేంత నీటిని నిల్వచేసుకోవచ్చని అంచనా. ఏపీలో 1100పైగా నదులు, వాగులు, వంకలున్నాయి. తెలంగాణలో కృష్ణా. గోదావరిలోకి వచ్చి చేరే ఉప నదులు, వాగులు, వంకలు అనేకమున్నాయి. ఒక్కో వాగుకు ఒక్కో కమిటీని ఏర్పాటుచేసి, కనీసం సీజన్లోనైనా నీటితో కళకళలాడేలా. చర్యలు చేపట్టాలి. వ్యవసాయ బోర్లద్వారా జరిగే నీటి వినియోగం వివరాలను సేకరించాలి. ఏటా ఎంతనీరు భూగర్భ జలంగా మారుతోంది, ఎంత నీటిని తోడేస్తున్నారనేది మదింపు చేసి, ఎంత వాననీటిని భూమిలోకి ఇంకేలా చేయాలనే అంచనాలను రూపొం దించాలి. చెరువుల పూడికతీత, కాలువల నిర్వహణ, సకాలంలో నీటి విడుదల వంటి చర్యల ద్వారా జలసంరక్షణకు తోడ్పడాలి. పారంపాండ్, ఇంకుడుగుంతల ఏర్పాటును ప్రోత్సహించాలి. తాగు నీటి, సాగునీటి బోర్లకు సంబంధించి సరఫరా సామర్థ్యం, రోజుకు తోడే నీటి వివరాలు నమోదు చేయాలి. దీనివల్ల ఒక బోరు నుంచి ఎన్నివేల లీటర్ల నీటిని తోడేస్తున్నారనే సంగతి ప్రజలకు అవగాహన . అందరి భాగస్వామ్యంతో నీటి సంరక్షణ చేపడితేనే జలభద్రత సుసాధ్యమవుతుంది.


అఖండ భూమి

సోమవారం 20 - 04 - 2026

# మహిళ రిజర్వేషన్ల విషయంలో బిజెపి విధానాలు మార్చుకోవాలి

ఆలేరు బీర్ల అయిలయ్య ....




**ఆలేరు ఏప్రిల్ 19. (అఖండభూమి న్యూస్):** పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్ (131వ రాజ్యాంగ సవరణ) ముసుగులో దేశ సమాఖ్య, స్వరూపాన్ని దెబ్బతీయాలని చూసిన మోడీ, అమిత్ షాల కుట్రలను కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో పటాపంచలు చేసిందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బీర్ల అయిలయ్య అన్నారు.ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి యాదగిరిగుట్టలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఒకవేళ పార్లమెంట్లో బిల్లు నెగ్గితే బిజెపి తమ ఘనతగా, ఓడిపోతే ప్రతిపక్షాలను లక్ష్యంగా చేద్దామని కుట్ర పన్నిందని ఆరోపించారు..గతంలో ఇలాగే 2020లో రైతులపై నల్ల చట్టాలు తెద్దామని ప్రజల నుండి వచ్చిన తీవ్ర వ్యతిరేకతతో బిజెపి బొక్క బోర్ల పడిందని గుర్తుకు చేశారు.. తెలంగాణ రాష్ట్రం తరఫున, దక్షిణాది రాష్ట్రాల ఐక్యత కోసం కృషి చేస్తున్న రేవంత్ రెడ్డికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. 2024లో రాజ్యాంగాన్ని మార్చి, రిజర్వేషన్లు ఎత్తేద్దామనికుట్రలు చేస్తుందని ఆరోపించారు, బలహీన వర్గాలని దెబ్బతీయాలని కుట్ర పన్నిందని చెప్పారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ ఉన్నంతవరకు బిజెపి ఆటలు సాగవ ని హెచ్చరించారు. మోదీకి కౌంట్‌డౌన్ మొదలైందని తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలకు మోదీ అన్యాయం చేయాలని చూస్తుంటే. రాహుల్ గాంధీ, మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గట్టిగా నిలబడి బిల్లును అడ్డుకోవడం గొప్ప విషయం అని అన్నారు. ఇప్పుడున్న 543 సీట్లతోనే మహిళా రిజర్వేషన్ అమలు చేస్తే కాంగ్రెస్ పార్టీ మద్దతిస్తుందని స్పష్టం చేశారు. బిజెపి పార్టీ ప్రవేశపెట్టిన మూడు బిల్లులో మహిళా అంశం లేదని అన్నారు. డీలిమిటేషన్ పేరుతో మళ్ళీ అధికారం లోకి రావడం కోసం ప్రయత్నం చేస్తున్న భారతీయ జనతా పార్టీకి మహిళా లోకానికి భారతీయ జనతా పార్టీ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయ అవసరాల కోసం, రాజకీయ ఎత్తుగడల కోసం మహిళలను అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయాలనుకుంటే భవిష్యత్తులో భారతీయ జనతా పార్టీకి మనుగడ ఉండదని హెచ్చరించారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ వైఖరి స్పష్టంగా లేదని చెప్పారు. ఈ బిల్లు విషయంలో బీజేపీ ద్వంద్వనీతి కనిపిస్తుందని తెలిపారు. మహిళా బిల్లును అమలు చేయాలనే ఉద్దేశం లేకుండా కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం బిల్లును వాడుకుంటున్న విధానం మహిళ బిల్లు ద్వారా తేటతెల్లమైందని స్పష్టం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యలే ఈ విషయాన్ని బయటపెట్టాయని అన్నారు. బిల్లు ఆమోదం పొందకపోయిన తమకు నష్టం లేదని చెప్పడం వారి అసలు ఉద్దేశాన్ని వెల్లడిస్తుందని ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాలను బలహీనపరిచే ప్రయత్నాలను ప్రజలు గట్టిగా తిప్పికొడుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో ఇండియా కూటమి దేశాన్ని రక్షించే శక్తిగా నిలుస్తోందని చెప్పారు. భవిష్యత్తులో కూడా ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి, చిన్న రాష్ట్రాల హక్కులను రక్షించడానికి ఇండియా కూటమి పోరాటం కొనసాగుతుందని హామీ ఇచ్చారు.

# చికాగో అమరవీరుల స్ఫూర్తితో మేడే వారోత్సవాలను పండుగ వాతావరణంలో జరుపుకుందాం

సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి....



**చౌటుప్పల్ ఏప్రిల్ 19. (అఖండభూమి న్యూస్):** రానా త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తున్న కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మేడే వారోత్సవాలను పండుగ వాతావరణంలో కార్మిక వర్గం జరుపుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో సిఐటియు జిల్లా కోశాధికారి ఎండి పాషా అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 140 సంవత్సరాల క్రితం అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పని దినం కోసం కార్మికులు చేసిన పోరాటాలు ప్రపంచ కార్మిక వర్గానికి దిక్సూచిగా నిలిచిందని చెప్పారు. ఆనాడు కార్మికులు చిందించిన రక్తం ఫలితంగానే ఎనిమిది గంటల పనిదినం, సెలవు సౌకర్యాలు, కనీస వేతన చట్టాల అవకాశం వచ్చిందని గుర్తు చేశారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు కార్పొరేట్ అనుకూల లేబర్ కోడ్లుగా మార్చడం కార్మిక వర్గానికి పెను ప్రమాదకరంగా మారనుందని ఆందోళన వ్యక్తం చేశారు. 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచే వెసులుబాటును నాలుగు లేబర్ కోడ్ లో యాజమాన్యాలకు కల్పిస్తున్నాయని ఆరోపించారు. కార్మిక సంఘాలను పెట్టుకునే కనీస హక్కును, కార్మిక వర్గానికి కవచకుండలాలుగా ఉన్న సమ్మె హక్కును నూతన లేబర్ కోడ్ల ద్వారా నిర్వీర్యం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హెయిర్ అండ్ ఫైర్ (కావాలన్నప్పుడు తీసుకోవడం, వద్దన్నప్పుడు తీసేయడం) పద్ధతి ద్వారా కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా చేస్తున్నారని బిజెపి ప్రభుత్వ విధానాలపై విరుచుకుపడ్డారు. రాజ్యాంగం కార్మిక వర్గానికి కల్పించిన హక్కులను కాపాడుకోవడానికి, నూతన లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, మేడే వారోత్సవాలను అన్ని కార్మిక వార్డులలో ఘనంగా నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు. మే వదిన అన్ని గ్రామాలలో, పట్టణాలలో, మండల కేంద్రాలలో కార్మిక సంఘాల కేంద్రాలలో ఎర్రజెండాలను ఎగురవేసి, కార్మిక వర్గ ఐక్యతను చాటి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చీమకుండ్ల శ్రీరాములు, సిఐటియు జిల్లా నాయకులు బత్తుల దాసు, నాయకులు జొన్నకంటి దేవయ్య, శివకుమార్, పాపయ్య, కోటయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీయులో చేరిన గిరిజన ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయులు

ఉపాధ్యాయ,విద్యారంగ సంక్షేమమే ఎస్టీయు ధ్యేయం




**యర్రగొండపాలెం ఏప్రిల్ 19 (అఖండ భూమి న్యూస్):** ఉపాధ్యాయ విద్యారంగ సంక్షేమమే ధ్యేయంగా 79 సంవత్సరాల పాటు విశేష కృషి చేస్తున్న రాష్ట్రోపాధ్యాయ సంఘం(ఎస్టీయు)తోనే తమ సమస్యల పరిష్కారమని భావించి, సుమారు 40 మంది ప్రభుత్వ మరియు గిరిజన ఆశ్రమ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఎస్టీయూలో చేరడం శుభపరిణామమని ఏఐఎస్టీఎఫ్( ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ఎలిమెంటరీ టీచర్స్ ఆర్గనైజేషన్) జాతీయ కార్యదర్శి పి.రమణారెడ్డి,ఎస్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.ఎర్రయ్యలు పేర్కొన్నారు. ఆదివారం ఎర్రగొండపాలెంలోని ఏపీఎస్డీవోహోం నందు ఎస్టియు మండలశాఖ ఆధ్వర్యంలో మండలశాఖ అధ్యక్షుడు కె.శామ్యూల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఎర్రగొండపాలెం,దోర్నాల,పుల్లలచెరువు మండలాలలో పనిచేస్తున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు మరియు గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న సుమారు 40 మంది ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను ఎస్టియు మార్కాపురం జిల్లాశాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు టి.కె.ఎస్.ప్రసాద్,ఆర్.దేశానాయక్ ఎస్టియు కండువాలు వేసి,సంఘ సభ్యత్వం అందజేసి, సంఘంలోకి సాదరంగా ఆహ్వానించడమైనది. ఈ సందర్భంగా ఏఐఎఫ్ఇటిఓ జాతీయకార్యదర్శి రమణారెడ్డి, ఎర్రయ్య మాట్లాడుతూ ఎన్నో కష్టాలను ఇబ్బందులను ఓర్చుకొని, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా,గిరిజన తండాలలో,గూడెంలలో గిరిజన విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిస్తున్న ఉపాధ్యాయులు సర్వీస్ పరంగా ఎదుర్కొంటున్న సమస్యల పట్ల అధికారులు నిర్లక్ష్య నిరంకుశ వైఖరి ప్రదర్శించడం తగదన్నారు.భవిష్యత్తులో గిరిజన ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా ఎస్టియు జిల్లా మరియు రాష్ట్ర సంఘం అండదండలుగా ఉంటుందన్నారు. వారి సమస్యలను పరిష్కరించే దిశగా ముందుంటామని తెలియజేయడమైనది.గిరిజన ఉపాధ్యాయులకు వార్షిక ఇంక్రిమెంట్లు మంజూరు చేసి సర్వీస్ రిజిస్టర్ నందు నమోదు చేయకపోవడం సరికాదని, సీనియార్టీ ప్రతిపాదికన ప్రమోషన్స్ ఇచ్చే విధంగా ఉన్నత అధికారులకు ఎస్టియు సంఘం పక్షాన ప్రాతినిధ్యం చేసి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయగలమని తెలియజేయడమైనది. గిరిజన ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వ అధికారులు సిబ్బంది సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని, అలా వ్యవహరించని పక్షంలో ఐటీడీఏ కార్యాలయం ఎదుట, డిటిడబ్ల్యూఓ కార్యాలయం ఎదుట ధర్నా చేయడానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ సమావేశానికి రాష్ట్ర కౌన్సిలర్ ఎం,పూర్ణయ్య,జిల్లాకార్యదర్శి ఆర్.మాలకొండ నాయక్,జిల్లా కౌన్సిలర్ మురళి గోపాల్,మండల గౌరవ అధ్యక్షులు జే,వెంకటేశ్వర్లు, పూర్వపు ప్రధాన కార్యదర్శి ఎస్.కె.గుల్షన్ బేగ్,త్రిపురాంతకం మండల ప్రధాన కార్యదర్శి ఏడుకొండలు,గిరిజన ఉపాధ్యాయుల ప్రతినిధులు భై స్వామి,బి.అంకన్న,రవీంద్ర, కనకయ్య,బాల గంగమ్మ,వీరమ్మ, బిల్లా హరి,కృష్ణారావు, హనుమయ్య,ఉపాధ్యాయులు పార్థసారధి,ఎస్.కె.అబ్దుల్ కలాం, జీ.వి.ఆంజనేయులు,సతీష్,వినయ్,చక్రధర్,ఎస్.శ్రీనివాసులు,ఎం.వెంకయ్య,శివయ్య,గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాటి నీ మర్యాద పూర్వకంగా కలసిన నరసరావుపేట ఆర్డీవో బాలకృష్ణ



**చిలకలూరిపేట ఏప్రిల్ 19 (అఖండ భూమి న్యూస్):** నరసరావుపేట ఆర్డీవో గా నియమితులు అయిన బాలకృష్ణ బాధ్యతలు స్వీకరించిన అనంతరం చిలకలూరిపేట నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు, ఈ సందర్భంగా ఆర్డీవో బాలకృష్ణ ని పుల్లారావు అభినందించారు...

## టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడిగా నియమితులైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన గండేపల్లి సొసైటీ ఛైర్మన్ కంటిపూడి సత్యనారాయణ



**కాకినాడ జిల్లా జగ్గంపేట ఏప్రిల్ 19 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ అత్యున్నత విభాగమైన పొలిట్ బ్యూరో సభ్యుడిగా జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూను అధిష్టానం నియమించింది. ఆదివారం జగ్గంపేట లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో గండేపల్లి సొసైటీ ఛైర్మన్ కంటిపూడి సత్యనారాయణ ఆధ్వర్యంలో జ్యోతుల నెహ్రూ ను పూలమాలలతోనూ సాలువా లతోను, పూల బుకేల తోనూ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన గండేపల్లి సొసైటీ త్రీ మ్యాన్ కమిటీ ఛైర్మన్ కంటిపూడి సత్యనారాయణ, డైరెక్టర్లు కంటిపూడి రామయ్య, గొల్లవిల్లి అన్నవరం ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ మా ప్రియతమ నాయకుడు జ్యోతుల నెహ్రూ సీనియార్టీ కి దక్కిన గౌరవం అని జగ్గంపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తూ నిత్యం ప్రజా సేవ చేస్తున్న మా నాయకుడికి తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడిగా పార్టీని మరింత బలోపేతం చేయడానికి ఆయన కు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించడానికి ప్రతిక్షణం ఆయనకు అందుబాటులో ఉంటామని ఈ సందర్భంగా టిడిపి అధిష్టానానికి జాతీయ టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి, జాతీయ టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ కి కంటిపూడి సత్యనారాయణ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్నవరం రిటైర్డ్ పి ఆర్ ఓ తులా రాము, రఘురామ కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను భగీరథ జయంతి ఆహ్వానించి ఘనంగా సత్కరించిన సగర సంఘం నేతలు



**కాకినాడ జిల్లా జగ్గంపేట ఏప్రిల్ 19 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 23వ తేదీన భగీరథ జయంతి వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వానించి అనంతరం ఇటీవల తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడిగా జ్యోతుల నెహ్రూను టిడిపి అధిష్టానం నియమించడంతో , ఆయననుమర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన పూల బొకేలతో శుభాకాంక్షలు తెలియజేసిన జగ్గంపేట నియోజకవర్గం సగర సంఘం నేతలు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ప్రియతమ నాయకులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ రాజకీయ అనుభవం టిడిపి పార్టీకి మరింత బలం చేకూరుస్తుందనిఅన్నారు. అదేవిధంగా ఆయనకు కొత్త బాధ్యతలు రావడం సంతోషం గా ఉంది అని , భవిష్యత్తులో ప్రజలకు ఇంకా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పోంద్రు బాలనాగు, పోట్రు కృష్ణ,పోట్రు రాముడు, చనిబోయిన నూకరాజు, నక్క వెంకటేష్, దంద్రు వీరబాబు, ములికి రాంబాబు, యడల చిరంజీవి, రేగాకుల జగ్గ గోపాల్, తంగేళ్ల పెద్ద అప్పన్న, గండికోట శ్రీను అధిక సంఖ్యలో సగర పెద్దలు పాల్గొన్నారు.

## ప్రత్తిపాటి నీ మర్యాద పూర్వకంగా కలసిన నరసరావుపేట డీఎస్పీ ఏం. హనుమంతరావు



**చిలకలూరిపేట ఏప్రిల్ 19 (అఖండ భూమి న్యూస్):** నరసరావుపేట డీఎస్పీ గా నియమితులు అయిన మేదరమెట్ల హనుమంతరావు బాధ్యతలు స్వీకరించిన అనంతరం మాజీ మంత్రి, చిలకలూరిపేట నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు, ఈ సందర్భంగా డీఎస్పీ మేదరమెట్ల హనుమంతరావు ని పుల్లారావు అభినందించారు.

## మున్నూరుకాపు భవనంలో సుదర్శన నరసింహ కళ్యాణం లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

**యాదగిరిగుట్ట ఏప్రిల్ 19.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని మున్నూరు కాపు సత్రం ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం నిర్వహించారు.108 మంది దంపతులతో సుదర్శన నరసింహ హోమం చేపట్టారు. అనంతరం ఒక వెయ్యి ఎనిమిది మంది దంపతులతో లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని భారీ ఎత్తున నిర్వహించారు. ఈ కళ్యాణంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల అయిలయ్య దంపతులు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించి, మన సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించే గొప్ప వేదికలని అన్నారు. ముఖ్యంగా మున్నూరు కాపు సత్రం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఎంతో భక్తి శ్రద్ధలతో, భారీ స్థాయిలో నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. 108 మంది దంపతులతో హోమం, 1008 మంది దంపతులతో కళ్యాణం నిర్వహించడం విశేషమని కొనియాడారు. ప్రజలందరికీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆశీస్సులు లభించాలని స్వామి వారిని ప్రార్థించారు. ప్రతి కుటుంబం సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు భారీగా పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం సమన్వయంతో ముందుకు సాగుదాం

టి పి సి సి ప్రధాన కార్యదర్శి పల్లె....



**ఆలేరు ఏప్రిల్ 19. (అఖండభూమి న్యూస్):** టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సూచనల మేరకు జిల్లాలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుండి బలోపేతం చేసేందుకు సమన్వయంతో ముందుకు సాగుదామని టిపిసిసి ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం నాడు హనుమకొండ జిల్లా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన అంశాలను చర్చించారు. బూత్లు కమిటీలను నియమించి, కాంగ్రెస్ పార్టీ బలోపేతం ద్వారా రాష్ట్రంలో బలమైన శక్తిగా తీర్చిదిద్దేందుకు తీసుకోవాల్సిన పలు అంశాలపై చర్చించారు.

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న గొంగిడి








**ఆలేరు ఏప్రిల్ 19. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని నిమ్మనగర్ (అబిద్ నగర్ గ్రామపంచాయతీ) లో ఆదివారం నాడు జరిగిన పోచమ్మ అమ్మవారి జాతరలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇంచార్జి గొంగిడి సునీత మహేందర్రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రానికి చెందిన క్యూ న్యూస్ విలేకరి సిద్ధు కుమారుడి బారసాల కార్యక్రమంలో పాల్గొని, చిన్నారిని ఆశీర్వదించారు. తదనంతరం గుండాల మండలంలోని రామారం గ్రామంలో పెద్ద పడిశాల గ్రామానికి చెందిన హైదరాబాద్ ఆంధ్రప్రభ పాత్రికేయులు సత్య నిశ్చితార్థ వేడుకలో పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేసిన బీర్ల ఫౌండేషన్



**ఆలేరు ఏప్రిల్ 19.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని టంగుటూరు గ్రామానికి జూకంటి ఐలయ్య ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ ఛైర్మన్ బీర్ల అనిత ఆదివారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐలయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండదండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బండి శ్రీనివాసులు, వార్డు సభ్యులు జన్నే రవి, బండి వంశీ, కుమార్, కల్లెపు సుభాష్, నామాల కృష్ణమూర్తి, బండి కుమార్, జాలపు కొండల్ రెడ్డి, బండి సిద్ధులు, అవునూరి శ్రీనాథ్, బండి నరేష్, నిమ్మల సారయ్య, జోగు ప్రసాద్, బండి కొమురయ్య, మామిడాల భరత్, భూపెల్లి భాస్కర్, మహంకాళి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకర మలుపుల్లో కుంభాకార దర్పణాల ఏర్పాటు



**పుల్లల చెరువు ఏప్రిల్ 19 (అఖండ భూమి న్యూస్):** ప్రకాశం మార్కాపురం జిల్లాల్లో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు జిల్లా పోలీస్ శాఖ పలు చర్యలు చేపట్టింది. అందులో భాగంగా ప్రమాదాలు తరచుగా జరుగుతున్న ప్రదేశాలు, ముఖ్యంగా బ్లాక్ స్పాట్‌లుగా గుర్తించిన ప్రాంతాల్లో కుంభాకార దర్పణాలు (కాన్వర్ మిర్రర్) అమర్చడం ద్వారా వాహనదారుల భద్రతను పెంచే దిశగా జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్., ఆదేశాల మేరకు మార్కాపురం సబ్-డివిజన్ డిఎస్పి యు.నాగరాజు పర్యవేక్షణలో యర్రగొండపాలెం సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.అజయ్ కుమార్ , పుల్లలచెరువు పోలీస్ స్టేషన్ ఎస్సై బి.సాంబశివరావు పుల్లలచెరువు మండలం లోని ప్రమాదకరమైన మలుపులు, జంక్షన్లు, వై జంక్షన్, యు టర్న్, విజిబిలిటీ తక్కువగా ఉన్న ప్రదేశాలను గుర్తించారు. ఈ ప్రాంతాల్లో వాహనదారులకు ఎదురుగా వచ్చే వాహనాలు సులభంగా కనిపించేలా కుంభాకార దర్పణాలు (కాన్వర్ మిర్రర్) పై సైన్ బోర్డు కనిపించే విధంగా ఏర్పాటు చేశారు. ఈ దర్పణాలు వాహనదారులకు ముందస్తు అవగాహన కల్పించి, ప్రమాదాలను నివారించడంలో ఏంతో ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు. ప్రమాదాలను పూర్తిగా నివారించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పుల్లలచెరువు పోలీస్ స్టేషన్ ఎస్సై బి.సాంబశివరావు తీసుకుంటున్న ఈ చర్యలకు ప్రజల సహకారం కూడా అవసరమని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ, వేగ నియంత్రణ పాటించడం, మలుపులు వద్ద జాగ్రత్తగా వాహనాలు నడపడం, రోడ్డు పరిస్థితులను గమనించడం వంటి అంశాలను కచ్చితంగా అనుసరించాలని సూచించారు.

## చిలకలూరిపేటలో కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**చిలకలూరిపేట ఏప్రిల్ 19 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని వెంకటేశ్వర ఆర్యవైశ్య కళ్యాణమండపం నందు కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ సంఘ సభ్యుల కోసం ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు.అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ గుంటూరు ఆదిత్య మెడికవర్ హాస్పిటల్స్ మరియు విజయవాడ హెచ్‌సిజి హాస్పిటల్స్ సంయుక్తంగా ఈ శిబిరాన్ని నిర్వహించాయి. నిరంతరం ప్రజల ఆరోగ్యం గురించి తపన పడే కెమిస్ట్ డ్రగ్గిస్ట్ సభ్యులు కొరకు ఇలాంటి కార్యక్రమం పెట్టడం చాలా సంతోషంగా ఉందని, చిలకలూరిపేటతో పాటు పలు ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో హాజరైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు...

## నీటి భద్రత చర్యలకు శ్రీకారం చుట్టి, పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన ప్రత్తిపాటి

వంకాయలపాడు, మైదవోలు గ్రామాల్లో పర్యటించిన మాజీ మంత్రి

బ్రిక్స్ పరిశ్రమలో సూర్య ఘర్ కింద ఏర్పాటుచేసిన సోలార్ యూనిట్ ప్రారంభించిన ఎమ్మెల్యే.

రూ.10 లక్షలతో నిర్మించే డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రత్తిపాటి






**చిలకలూరిపేట ఏప్రిల్ 19 (అఖండ భూమి న్యూస్):** నీటిభద్రత.. సాగునీటి సంఘాల బాధ్యతలో భాగంగా మాజీమంత్రి. శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదివారం యడ్లపాడు మండలం మైదవోలు గ్రామంలో చేపట్టిన నీటివనరుల సంరక్షణ పనుల్ని ప్రారంభించారు. స్థానిక చెరువులోని గుర్రపుడెక్క, చెత్త తొలగింపు పనుల్ని దగ్గరుండి పర్యవేక్షించారు. అనంతరం మైదవోలులోని నక్క కోటేశ్వరరావు బ్రిక్స్ పరిశ్రమలో సూర్య ఘర్ పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన 25 కిలోవాట్స్ సోలార్ ఎనర్జీ యూనిట్ ను ఆయన స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. చివరిగా వంకాయలపాడులో రూ.10 లక్షలతో నిర్మించ తలపెట్టిన సిమెంట్ డ్రైన్ల నిర్మాణ పనులకు ప్రత్తిపాటి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జవ్వాజి మధన్ మోహన్, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు కందిమల్ల రఘురామారావు, ముద్దన నాగేశ్వరరావు, మద్దూరి శ్రీనివాస రెడ్డి, పోపూరి వెంకయ్య, షేక్ బుడే, సద్దాం, గ్రామ నాయకులు నక్క కోటేశ్వరరావు, నక్క పోతురాజు, పిచేశ్వరరరావు, షేక్ నాగూర్, మస్తాన్ వలి, సాంబశివరావు, కపాలి, అదం, టీడీపీ నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ ఫలితాల్లో బలిగట్టం విద్యార్థుల ప్రభంజనం: స్టేట్ సెకండ్ ర్యాంకర్ ఠాగూర్‌ను అభినందించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు




**నర్సీపట్నం ఏప్రిల్ 19 (అఖండ భూమి న్యూస్):** నవోదయ మరియు సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో బలిగట్టంలోని ఎస్.డి సైనిక్/నవోదయ అకాడమీ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ముఖ్యంగా నవోదయ ఎంట్రన్స్‌లో ఎస్.ఆర్.ఆర్ ఠాగూర్ 100 మార్కులకు గాను 98.75 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకును కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం నాడు స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో గౌరవ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారిని విద్యార్థులు కలిశారు. స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించిన ఠాగూర్‌తో పాటు ఉత్తమ ఫలితాలు సాధించిన ఆర్.జయ కార్తీక్ (91.25), బి.చేతన్ (91.25), కార్తికేయ (91.25)లను స్పీకర్ ప్రత్యేకంగా అభినందించారు. కేవలం నవోదయలోనే కాకుండా సైనిక్ స్కూల్ ఫలితాల్లో కూడా అకాడమీ విద్యార్థులు సత్తా చాటారు. సైనిక్ స్కూల్ ఎంట్రన్స్‌లో ఎస్.ఆర్.ఆర్ ఠాగూర్ 252/300 మార్కులతో టాప్‌లో నిలవగా, సాధ్విన్ 215 మార్కులు, జయ కార్తీక్ 212 మార్కులు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ఇంతటి ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల అయ్యన్నపాత్రుడు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులను తీర్చిదిద్దిన అకాడమీ యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను ఆయన కొనియాడారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో పట్టణ సీఐ గఫుర్, టిడిపి జిల్లా అధికారప్రతినిధి లాలం శ్రీరంగ స్వామి, అకాడమీ సిబ్బంది, విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే బండారు చేతులు మీదుగా రూ.10 లక్షల టిటిడి నిధులు



**ఆలమూరు, ఏప్రియల్ 19(అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని చొప్పెల్ల గ్రామ దేవత శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ అభివృద్ధికి తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి)వారి శ్రీవాణి ట్రస్ట్ రూ. 10 లక్షలు చెక్ ను ఆదివారం వాడపాలెం లోని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండారు చేతుల మీదుగా డిసి చైర్మన్ మెర్ల గోపాల స్వామి ఆధ్వర్యంలో శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ కమిటీ వారికి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మాట్లాడుతు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వారి చొరవతో శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ అభివృద్ధికి టిటిడి శ్రీవాణి ట్రస్ట్ రూ. 10 లక్షలు గ్రాంటును తెచ్చినందుకు ఎమ్మెల్యే కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బళ్ల హరికృష్ణ, మద్ది సతీష్, సుంకర కామరాజు,ఆలయ కమిటీ సభ్యులు పిల్లా నారాయణమూర్తి(పిఎన్ఎమ్), మురకొండ సూరిబాబు, నందపునీడి గోవిందరాజు, అన్యం యేసు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆశలు, ఆలోచనలు, ఆకాంక్షలు నిజం చేసే ఏకైక రాజకీయ నాయకుడు చంద్రబాబునాయుడు : ప్రత్తిపాటి

హైదరాబాద్ ను ఐటీ హబ్ గా మలిచిన దార్శనికుడు...

అమరావతిని ఏఐ, క్వాంటమ్ సాంకేతికతల డెస్టినేషన్ గా మారుస్తున్న విజనరీ.

పోలవరం సాధకుడు.... నవ్యాంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి పాటుపడుతున్న నిత్య శ్రామికుడు

దూరదృష్టి.. పట్టుదల.... ప్రజాసేవపై అంకిత భావం...కలిగిన ప్రగతి కాముకుడు చంద్రబాబునాయుడికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు : ప్రత్తిపాటి



**చిలకలూరిపేట ఏప్రిల్ 19 (అఖండ భూమి న్యూస్):** చంద్రబాబు నాయుడు.. ప్రపంచ రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న రాజకీయ దురంధరుడు. విద్యార్థులకైనా, తలపండిన రాజకీయ నాయకులకైనా ఆయన ఆలోచనలు నిత్య పాఠ్యాంశాలు. చంద్రబాబు.. ఈ పేరు కోట్ల మందికి స్ఫూర్తి.. ప్రజల ఆశలు.. ఆకాంక్షలు.. ఆలోచనల్ని సాకారం చేసే రాజకీయ చైతన్య దీప్తి చంద్రబాబు. విద్యార్థి నాయకుడిగా ప్రస్థానం ఆరంభించి.. జాతీయ రాజకీయాలను శాసించే స్థాయికి ఎదిగిన తిరుగులేని నాయకుడు. అవినీతి, దోపిడీలను నమ్ముకున్న రాజకీయ నేరస్తుల పాలిట సింహస్వప్నం. అభివృద్ధి అనే పదానికి ప్రతిరూపం.. సంక్షేమ పథకాల రూపకర్త. ఆధునిక పాలనా విధానాలు.. పరిపాలన సంస్కరణలకు ఆద్యుడు. కాలం కంటే వేగంగా భవిష్యత్ ను అంచనా వేయడంలో దిట్ట చంద్రబాబు. రాజకీయ వైకుంఠపాళిలోని విషసర్పాలను దాటుకొని, ప్రజాబలంతో ఎదిగిన తిరుగులేని డైనమిక్ పొలిటీషియన్. హైదరాబాద్ ను ఐటీ హబ్ గా మలిచిన దార్శనికుడు... అమరావతిని విశ్వ నగరంగా, ఏఐ, క్వాంటమ్ సాంకేతికతల డెస్టినేషన్ గా మారుస్తున్న విజనరీ లీడర్ చంద్రబాబు. పోలవరం సాధకుడు.... నవ్యాంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి పాటుపడుతున్న నిత్య శ్రామికుడు. దూరదృష్టి.. పట్టుదల.... ప్రజాసేవ పట్ల అంకిత భావం...కలిగిన ప్రగతి కాముకుడు, రాష్ట్ర నాయకుడు, తెలుగుదేశం అధినేత, ముఖ్యమంత్రి ప్రజల ప్రియతమ నాయకుడు, చంద్రబాబు నాయుడుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను." అని మాజీ మంత్రి ప్రత్తిపాటి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# నీటి సంరక్షణను ఉద్యమంలా చేపట్టండి : ప్రత్తిపాటి

పాలకుల ఆలోచనల ఆచరణతోనే నీటి కొరతను అధిగమించగలం.

సాగునీటి భద్రతతో ప్రజలు భాగస్వాములైతనే ఉత్తమ ఫలితాలు.

గ్రామాల్లో తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోండి.

నీటి భద్రత విధానాలపై ఇరిగేషన్, ఎన్.ఎస్.పీ, ఆర్.డబ్ల్యూఎస్ అధికారులు, సాగునీటి సంఘాల అధ్యక్షులతో ప్రత్తిపాటి ప్రత్యేక సమీక్ష.




**చిలకలూరిపేట ఏప్రిల్ 19 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నీటిభద్రత -- సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమం యొక్క లక్ష్యాలు, ప్రయోజనాలను అధికారులు గ్రహించాలని, సాగునీటి సంఘాల అధ్యక్షులు, ప్రజలతో సమన్వయం చేసుకుంటూ, గ్రామాల్లో నీటి సంరక్షణ చర్యల్ని ఉద్యమంలా చేపట్టాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన నీటిభద్రత 100 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రత్తిపాటి నియోజకవర్గంలోని సాగునీటి సంఘాల అధ్యక్షులు, మండల నాయకులు, ఎంపీడీవోలు, ఆర్ డబ్ల్యూఎస్, ఎన్.ఎస్.పీ, ఇరిగేషన్ అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి నీటిసంరక్షణ, భూగర్భ నీటి నిల్వల పెంపుపై అధికారులు, నాయకులకు మార్గనిర్దేశం చేశారు. వేసవిలోనే నియోజకవర్గంలోని తాగు, సాగునీటి చెరువులు, నీటి కుంటలు, కాలువలను పూర్తిగా బాగు చేయాలని, నీటి నిల్వ.. ప్రవాహానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా పూడిక తీత, కంపచెట్ల తొలగింపు పనులు వేగంగా పూర్తిచేయాలని సూచించారు. ప్రభుత్వం ఒక లక్ష్యసాధనకోసం చేపట్టిన నీటిభద్రత 100 రోజుల ప్రణాళికలో ప్రజల్ని భాగస్వాముల్ని చేస్తేనే ఉత్తమ ఫలితాలు సాధించగలమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు.

**కొండవీడుపై చెక్ డ్యామ్ నిర్మాణ ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయండి..**

ప్రముఖ పర్యాటక ప్రాంతం కొండవీడుపై కేంద్ర నిధులతో చేపట్టే చెక్ డ్యామ్ నిర్మాణ ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేయాలని ప్రత్తిపాటి ఇరిగేషన్ ఏఈ కిరణ్ ను ఆదేశించారు. వర్షపు నీటిని కొండపైనే నిల్వచేసి, పర్యాటకుల అవసరాలకు వినియోగించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ప్రతిపాదనలు సిద్ధమైన వెంటనే కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించి, అవసరమైన నిధులు మంజూరయ్యేలా చూస్తానని ప్రత్తిపాటి తెలిపారు.

**చెరువులు, కాలువల ఆధునికీకరణ పనులు ...**

నియోజకవర్గ ప్రజల నీటి అవసరాలు తీర్చే చెరువు కట్టల పటిష్టతపనులు, ఆధునికీకరణ పనులు, కాలువల శుభ్రత పనులు ఉపాధి కూలీలతో చేయించాలన్నారు. పనులు సకాలంలో పూర్తయితే, ఇప్పుడు నీటిని నిల్వచేసుకోవడానికి, భవిష్యత్ లో నీటి ప్రవాహానికి ఎలాంటి సమస్య ఉండదన్నారు. తాగునీటి సమస్య లేకుండా గ్రామాల్లో నీటి సరఫరా జరగాలని, అవసరమైన చోట కొత్త బోర్లు వేయడం.. పాత బోర్లను బాగు చేయించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆర్.డబ్ల్యూఎస్ అధికారులకు ప్రత్తిపాటి సూచించారు. కాలువలపై డ్రాపుల నిర్మాణం, కొత్త షట్టర్ల బిగింపు వివరాలు కూడా సిద్ధం చేయాలన్నారు. కాలువకట్టలపై ఎక్కడా గండ్లు లేకుండా చూడాలని, రైతులతో మాట్లాడి, కాలువకట్టలు బలహీనపడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు.

**చలివేంద్రాలు ఏర్పాటు చేసి, ప్రజలకు సురక్షిత తాగునీరు అందించండి.**

గ్రామాల్లో మంచినీటి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, ప్రజలకు సురక్షిత తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని, వేసవిలో ఎక్కడా ప్రజలకు తాగునీరు అందలేదనే ఫిర్యాదులు రాకూడదని ప్రత్తిపాటి ఎంపీడీవోలకు తేల్చిచెప్పారు. నీటి సంరక్షణ పనులు ప్రతిపాదనలు అధికారులు సిద్ధం చేస్తే. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో మాట్లాడి, అవసరమైన వాటికి నిధులు మంజూరయ్యేలా చూస్తానని ప్రత్తిపాటి అధికారులకు తెలియచేశారు. సమీక్ష సమావేశంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తేళ్ల సుబ్బారావు, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు మద్దూరి శ్రీనివాస రెడ్డి, కందిమల్ల రఘురామారావు, ముద్దన నాగేశ్వరరావు, మద్దిబోయిన శివ , బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, సాగునీటి సంఘాల అధ్యక్షులు, మండల నాయకులు, ఎంపీడీవోలు, ఆర్ డబ్ల్యూఎస్, ఎన్.ఎస్.పీ, ఇరిగేషన్, అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాటిని సత్కరించిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు




**చిలకలూరిపేట ఏప్రిల్ 19 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పార్టీకి చేసిన సేవలను గుర్తించి రీజనల్ కో ఆర్డినేటర్ పదవిని కట్టబెట్టడం హర్షించదగ్గ విషయమని చిలకలూరిపేట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం ప్రత్తిపాటి పుల్లారావు ని నాయకులు, కార్యకర్తలు చిలకలూరిపేట పట్టణంలోని క్యాంప్ కార్యాలయం నందు కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. పుష్పగుచ్ఛాన్ని అందించి, దుశ్శాలువతో సత్కరించి, ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నాయకులందరి సమర్థమైన నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవుతుందని, రాష్ట్రవ్యాప్తంగా పార్టీ అభివృద్ధికి విశేష కృషి జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ సిద్ధాంతాలు ప్రజలకు మరింత చేరువ అవుతూ, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లే దిశగా నాయకత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా ఈ నియామకాలు పార్టీకి కొత్త ఉత్సాహాన్ని తీసుకువచ్చాయని, కార్యకర్తలకు మరింత ప్రేరణనిస్తాయని తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో పార్టీ కార్యకలాపాలు మరింత వేగవంతం అవుతాయని, ప్రజా సమస్యల పరిష్కారానికి సమర్థంగా ముందుకు సాగుతామని నాయకులు స్పష్టం చేశారు. ప్రత్తిపాటి పుల్లారావు నాయకత్వంలో పనిచేయడం తమకు గర్వకారణంగా ఉందని వారు తమ సంతోషాన్ని వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జి డి సి సి బ్యాంకు చైర్మన్ మానం వెంకటేశ్వర్లు , యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా , పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్ , మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి మదన్ , బండారుపల్లి సత్యనారాయణ , కామినేని సాయిబాబా , రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ నాయకులు, తెలుగు మహిళలు, మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టపల్లి. వాసవి ఆర్యవైశ్య సత్రం అధ్యక్ష ఎన్నికలకు నగర మోగింది




**మాచవరం ఏప్రిల్ 19 (అఖండ భూమి న్యూస్):** మట్టపల్లి వాసవి ఆర్యవైశ్య నిత్య అన్నదాన కట్టడి సంఘం నూతన అధ్యక్ష పదవులకు ఎన్నికల నగారా మోగింది. ఈనెల 27వ తేదీ నుండి 29వ తేదీ వరకు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని, ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు అన్నారు. 30వ తేదీన నామినేషన్ల పరిశీలన అనంతరం మే 2,3 తేదీల్లోనామినేషన్ల ఉపసంహరణ ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగుతుందన్నారు. పోటీ చేసే అభ్యర్థుల జాబితా మే 3 వ తేదీన సాయంత్రం కల్లా ప్రకటిస్తామన్నారు. మే 10వ తేదీ మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని వాసవి ఆర్యవైశ్య సత్రం ఆవరణలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4:00 వరకు జరుగుతాయి అన్నారు 10వ తేదీ సాయంత్రం ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులను ప్రకటిస్తామన్నారు. ఈ సంవత్సరం తెలంగాణ రాష్ట్రానికి అధ్యక్ష ఎన్నికలు జరుగుతాయి అన్నారు. ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్ కు చెందిన పల్నాడు జిల్లా నుండి దాచేపల్లి మా శెట్టి బుజ్జి అధ్యక్షులుగా కొనసాగుతున్నారు

## శంఖవరంలో ఘనంగా చిన్నారుల కోలాటం గజ్జ పూజ




**శంఖవరం ఏప్రిల్ 19 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రం శంఖవరంలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి సన్నిధిలో చిన్నారుల కోలాటం గజ్జ పూజ ఘనంగా జరిగింది. ఆలయ ఆవరణలో శనివారం సాయంత్రం ఆరు గంటల నుండి పల్లపు వీధి రామాలయం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో రాజమండ్రి సమీపంలోని గౌరీపట్నం గ్రామానికి చెందిన గురువు ఆండ్రు సురేష్ బాబు, వెల్దుర్తి గ్రామానికి చెందిన గురువు సూర్నిడి విష్ణు పల్లపు వీధి చిన్నారులచే కోలాటం గజ్జ పూజను శాస్త్రక్తంగా సనాతన ధర్మ ప్రకారం నిర్వహించి, శంఖవరం గ్రామంలో మొట్ట మొదటిగా చిన్నారులు కోలాటం ప్రదర్శించారు. ఈ సందర్భంగా కోలాటం గురువు ఆండ్రు సురేష్ బాబు మాట్లాడుతూ కనుమరుగవుతున్న కోలాట విద్యను వెలుగులోకి తీసుకువచ్చి, తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో దాసా సాహిత్య ప్రాజెక్ట్ ద్వారా18 సంవత్సరాలుగా ఖమ్మం, తూర్పు, పశ్చిమ, కర్ణాటక, వైజాగ్, ఒరిస్సా ప్రాంతాలలో మొత్తం 290 కోలాటం బృందాలను తయారు చేశామన్నారు. శంఖవరం గ్రామంలో నూతనంగా ఏర్పడిన కోలాటం బృందం 291వది అని సురేష్ బాబు పేర్కొన్నారు. చిన్నారులు ప్రదర్శించిన కోలాటం తిలకించేందుకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి పర్వత సురేష్, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని కోలాటం గురువులు సురేష్ బాబు, విష్ణు లను ఘనంగా సత్కరించి, కోలాటం ప్రదర్శించిన చిన్నారులను అభినందించారు. కోలాటం బృందం శిక్షణకు గజ్జ పూజకు ఆద్యంతం కృషిచేసిన సకిరెడ్డి గోవిందును గ్రామస్తులు అభినందించారు.

# ప్రాణం ముఖ్యం... నిబంధనలు తర్వాత

- ఆధార్ లేకున్నా ఆపన్న హస్తం
- మెర్సీ చికిత్సకు ముందుకొచ్చిన ప్రభుత్వం
- సీఎం సహాయనిధి ద్వారా తక్షణ సాయం
- మానవత్వానికి ముద్ర వేసిన కూటమి ప్రభుత్వం
- అనాథ బాలికకు రూ.4 లక్షల నాజ మంజూరు
- ప్రజారోగ్యమే లక్ష్యం
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్





**రాజమహేంద్రవరం ఏప్రిల్ 19 (అఖండ భూమి న్యూస్):** మానవత్వాన్ని చాటుతూ కూటమి ప్రభుత్వం మరోసారి ఆదర్శంగా నిలిచింది. ఎటువంటి ఆధారాలు లేని అనాథ బాలిక శ్రీరామ మెర్సీకి ఆరోగ్యం కుదుటపడేందుకు రూ.4 లక్షల నాజ (లెటర్ ఆఫ్ క్రెడిట్)ను ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేయగ సదరు నాశీష ని మహిళ కళాశాల వద్ద ఉన్న సదనం హోమ్ లోని మెర్సీకి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అందచేసి మాట్లాడారు. ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఎప్పటికప్పుడు సూచిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీరామ మెర్సీ అనే చిన్నారి తల్లిదండ్రులు లేకుండా అనాథగా చైల్డ్ హోమ్‌లో ఉంటూ, తీవ్ర అనారోగ్యంతో బాధపడుతోందని తెలిపారు. ఆ బాలికకు అవసరమైన ఆధార్ వంటి గుర్తింపు పత్రాలు లేకపోయినా, "నిబంధనలు కాదు -- ప్రాణం ముఖ్యం" అనే దృక్పథంతో వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.4 లక్షల నాజ మంజూరు చేయించామని పేర్కొన్నారు. పాపకు అత్యవసర శస్త్రచికిత్స అవసరం ఉన్నందున సమయాన్ని వృథా చేయకుండా కలెక్టర్... సంబంధిత అధికారులతో సమన్వయం చేసి వెంటనే చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఆసుపత్రి యాజమాన్యంతో కూడా మాట్లాడి చికిత్స త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టామని తెలిపారు. అదే విధంగా ప్రభుత్వం ఎప్పుడూ అభాగ్యులకు అండగా నిలుస్తుందని, అవసరమైతే నిబంధనలను సడలించి అయినా ప్రాణాలను కాపాడటం తమ బాధ్యతగా భావిస్తున్నామని స్పష్టం చేశారు. ఇటీవల కూడా మంత్రి నారా లోకేష్ సహకారంతో కోట్ల రూపాయల ఇంజెక్షన్ ను పునర్వికకు చేయించి చికిత్స అందించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇది నాయకత్వంలోని చిత్తశుద్ధి, మానవత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఇకపై కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని, ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని మరవకుండా మరింత బాధ్యతతో పనిచేస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కా దేవివరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాజమహేంద్రవరం సదస్సు దిశానిర్దేశం

-- కే.ఆర్. సూర్యనారాయణ, రాష్ట్ర అధ్యక్షులు, ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం







**రాజమహేంద్రవరం; ఏప్రిల్ 19 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ ఉద్యోగుల శక్తి, సామర్థ్యాలను సరైన దిశలో వినియోగించడంలో విఫలమైందని, వాటిని సక్రమ మార్గంలో నడిపించేందుకు ఈ సదస్సు దిశానిర్దేశం చేస్తుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే.ఆర్. సూర్యనారాయణ తెలిపారు. ఆదివారం రాజమహేంద్రవరం ఆనం కళా కేంద్రంలో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సచివాలయ ఉద్యోగుల విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన మేధోమథన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: సచివాలయ ఉద్యోగులను తక్షణమే వారి మాతృ శాఖలకు అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సర్వేలు ద్వారా సాధించిన ప్రగతిని ప్రజలకు వెంటనే వెల్లడించాలని సూచించారు. సచివాలయ ఉద్యోగులపై పెరుగుతున్న వేధింపులను తక్షణం నిలిపివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సదస్సులో 18 ఫంక్షనరీల ప్రతినిధులు ప్రవేశపెట్టిన నివేదికలను లోతుగా చర్చించి, సమస్యల పరిష్కారానికి మార్గాలు కనుగొన్నారు. ఈ అంశాలను ప్రభుత్వానికి నివేదించాలని సదస్సు తీర్మానించింది. సదస్సులో ఎపీ+జూఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. రమేష్ కుమార్, తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు పి. గిరి ప్రసాద్ వర్మ, రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల నాయకుడు కురుబ హనుమంతు, రాష్ట్ర నాయకులు కిషోర్, వై. వినయ మోహన్, పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు యాళ్ల మోహనరావు, కాకినాడ జిల్లా అధ్యక్షులు ఎం. జగన్నాథం, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు కే. మల్లిబాబు, ఏలూరు జిల్లా అధ్యక్షులు ఎన్. రామకృష్ణారావు, విశాఖ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, కర్నూలు జిల్లా అధ్యక్షులు బంగి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. తూర్పు గోదావరి జిల్లా సచివాలయ ఉద్యోగుల నాయకులు వరసాల రామదాసు, కే. సుభాకర్, పశ్చిమ గోదావరి జిల్లా నాయకులు ఉమర్ అలీషా, కాకినాడ జిల్లా నాయకులు లోవరాజు, కోనసీమ జిల్లా అధ్యక్షులు ఎం. శ్రీనివాస్, కాకినాడ జిల్లా నాయకులు జ్యోతుల రాంబాబు, రత్నరాజు తదితరులు ప్రసంగించారు. 18 ఫంక్షనరీల తరపున మధులత, భాస్కర్, అజయ్ జోష్, వీరేంద్ర, మోహన కృష్ణ, శివారెడ్డి, సత్తిరాజు, ధర్మతేజ, ఉదయ్, వరప్రసాద్, మహేష్, అనిల్ తదితరులు విభాగాల వారీగా తీర్మానాలు ప్రవేశపెట్టారు. సమావేశం ప్రారంభంలో ఇటీవల అధిక పనిభారం వల్ల మరణించిన సచివాలయ ఉద్యోగులకు సంతాపం తెలియజేస్తూ మౌనం పాటించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో సదస్సు ప్రారంభమైంది.

# కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం

-జగన్ పాలనలో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు

-జగన్ నిర్వాకం వలన

అన్ని రంగాల్లో వెనుకబడ్డాం

-కూటమి పాలనలో నమ్మకం పెరిగి

పెట్టుబడులు వస్తున్నాయి

-అభివృద్ధితో పాటు సంక్షేమానికి

కట్టుబడ్డ కూటమి ప్రభుత్వం

-పార్టీ కోసం కృషి చేస్తున్న నాకు పొలిట్ బ్యూరో

సభ్యునిగా మూడోసారి అవకాశం

-మాజీ ఎంపీ భరత్ తప్పుడు ప్రచారం మానుకోవాలి

-హత్య రాజకీయాలలో జగన్ నేర్పరి.. ఏబీఎన్

రాధాకృష్ణ జాగ్రత్తగా ఉండాలి

-జగన్ నిజస్వరూపం ప్రజలకు తెల్సింది .. మళ్ళీ

అధికారంలోకి రానివ్వరు

-అమరావతి ఒక బ్రహ్మాండమైన నగరంగా

తయారవుతుంది

-మహిళా రిజర్వేషన్ అంగీకరించపోవడం

ప్రతిపక్షాల తప్పిదం

-ప్రెస్ మీట్ లో టిడిపి పోలిట్ బ్యూరో మెంబర్.

రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల




**రాజమహేంద్రవరం, ఏప్రిల్ 19: అఖండ భూమి;** జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో భ్రష్టు పట్టించారని, కూటమి ప్రభుత్వం వచ్చాక మళ్ళీ గాడిన పడిందని టిడిపి పోలిట్ బ్యూరో మెంబర్, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. కూటమి పాలనలో నమ్మకం పెరిగి పెట్టుబడులు వస్తున్నాయన్నారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం అయ్యాయని ఆయన పేర్కొన్నారు. శాసనసభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆయన నివాసంలో ఆదివారం ఉదయం పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్న తాను పార్టీకోసం కృషి చేస్తున్నానని, అందుకే మూడోసారి పోలిట్ బ్యూరోలో అవకాశం ఇచ్చి, సముచిత గౌరవం కల్పించారని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకి , పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధితో పాటు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని గోరంట్ల అన్నారు. జగన్ పాలనలో పెట్టుబడులు వెనక్కి పోయాయని, కూటమి పాలనలో నమ్మకం పెరిగి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి పెట్టుబడి దారులు ముందుకు వస్తున్నారని అన్నారు. జగన్ అధికారంలో ఉన్నపుడు చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టి 54 రోజులు జైల్లో పెట్టించారని గోరంట్ల ధ్వజమెత్తారు. చంద్రబాబును జైల్లో పెట్టించిన దుర్మార్గుడు జగన్ అని ప్రజలు ఆగ్రహించారని, అందుకే 11సీట్లకు పరిమితం చేసారని ఆయన అన్నారు. 'జగన్ బెంగళూరులో ఉంటాడు, అప్పుడప్పుడు రాష్ట్రానికి వస్తాడు.అల్లరి చేసి మళ్ళీ వెళ్తాడు' అని ఆయన వ్యాఖ్యానించారు. ఆస్తికోసం చెల్లిని, తల్లిని దూరం పెట్టారని ఆయన దుయ్యబట్టారు. ఆయన లాంటి రాక్షసుడు మళ్లీ అధికారంలోకి వస్తే రాష్ట్రంతో పాటు దేశమే నాశనం అవుతుందని ఆయన విమర్శించారు. జగన్ నిజ స్వరూపం ప్రజలకు తెలిసిపోయిందని, అందుకే జగన్ పొరపాటున కూడా మళ్లీ అధికారంలోకి వచ్చే అవకాశం లేదని, ప్రజలు కూడా ఎట్టి పరిస్థితుల్లో జగన్ ని రానివ్వరని గోరంట్ల స్పష్టం చేశారు. బైపాస్ పేరుతో ఉన్న ప్రాజెక్ట్ ను మాజీ ఎంపీ భరత్ రద్దు చేయించాడని గోరంట్ల విమర్శించారు. ఆతర్వాత గడ్కరీ కాళ్ళు పట్టుకుంటే ఫ్లై ఓవర్ మంజూరు అయ్యిందన్నారు. ప్రమాదాలు జరిగింది భరత్ వలననే అని, నిజానికి బైపాస్ పూర్తి అయ్యి ఉంటే మరింత ట్రాఫిక్ సమస్య తగ్గేదని ఆయన పేర్కొన్నారు. భరత్ వలన నగరంలో రోడ్డు లు నాశనం అయ్యాయని, మ్యూజికల్ ఫౌంటెన్ అని లక్షలు ఖర్చు చేశారని , అది ఒక్క రోజు కూడా పనిచేయలేదని విమర్శించారు. కంబాల చెరువు నాశనం చేశారన్నారు. ఇకనైనా తప్పుడు ప్రచారం చేయడం భరత్ మానుకోవాలని ఆయన హితవు పలికారు. మహిళలు పాదయాత్రగా వస్తే దండయాత్ర చేసిన ఘనత భరత్ దని ఆయన విమర్శించారు. రాష్ట్ర రాజధాని సెల్ఫ్ ఫైనాన్సింగ్ క్యాపిటల్ గా ఎమ్మెల్యే గోరంట్ల అభివర్ణించారు. అమరావతి ఒక బ్రహ్మాండమైన నగరంగా తయారవుతుందన్నారు. రెండు లక్షల రూపాయల ఆదాయం వచ్చేది అమరావతి అని, గుంటూరు, తెనాలి, మంగళగిరి అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయని ఆయన అన్నారు. హైదరాబాద్ అభివృద్ధి ఘనత అంతా చంద్రబాబుదేనని ఆయన స్పష్టంచేసారు. హత్యలు చేయించడంలో ఆరితేరిన వ్యక్తి జగన్ రెడ్డి అని గోరంట్ల ఆరోపించారు. ప్రజా సమస్యలు వెలుగులోకి తీసుకొస్తున్న ఏబీఎన్ రాధాకృష్ణకు జగన్ నుంచి ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తంచేసారు. 'హత్య రాజకీయాలలో జగన్ నేర్పరి, మీ పై దాడి చేసే అవకాశం ఉంది. అందుకే జాగ్రత్తగా ఉండాలి రాధాకృష్ణ' అంటూ గోరంట్ల హెచ్చరించారు. వైయస్ఆర్ సిపి కార్యకర్తలు నరుకుతా అని అంటున్నారని, వైయస్ఆర్ సిపి నాయకులు విష నాగులవంటివారని, వైయస్ఆర్ సీపీలో మూర్ఖ శిఖా మణులు ఉన్నారని గోరంట్ల పేర్కొన్నారు. జగన్ ఒక శాడిస్ట్ కాబట్టే పార్లమెంట్లో అమరావతి బిల్లు వ్యతిరేకించాడని ఆయన అన్నారు. జగన్ కి అమరావతిలో అభివృద్ధి జరగటం ఇష్టం లేదని, పెట్టుబడులు రాకుండా చెయ్యడంకోసమే మావి గన్ గురించి జగన్ పిచ్చి మాటలు మాట్లాడుతున్నాడని ఆయన విమర్శించారు. వర్షాలతో అన్ని మునిగిపోవాలని వైయస్ఆర్ సిపి నాయకులు కోరుకుంటున్నారని ఆయన విచారం వ్యక్తంచేసారు. జనాభా ప్రతిపాదికన చేస్తే దక్షిణాది రాష్ట్రాలకు సీట్లు తగ్గుతాయని, ఫలితంగా మనం త్రీవంగా నష్టపోతామని గోరంట్ల వ్యాఖ్యానించారు. మహిళా రిజర్వేషన్ అంగీకరించపోవడం ప్రతిపక్షాల తప్పిదమన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆయాసంతో ఇబ్బంది పడుతున్నారని, శస్త్ర చికిత్స చేసినందున త్వరలో కోలుకుని ప్రజా క్షేత్రంలోకి వస్తారని గోరంట్ల పేర్కొన్నారు స్వీయ గణన లేదా ఇంటికి వచ్చినప్పుడు జనాభా గణన లో ప్రజలు అందరూ పాల్గొనాలని గోరంట్ల సూచించారు. 35మందికి సీఎంఆర్ ఎఫ్ చెక్కులు కాగా ఈ రోజు 35 మందికి 31 లక్షలు సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను గోరంట్ల అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.పీ వెలుగుబంటి సత్య ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి మజ్జి పద్మావతి, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, రూరల్ మండలం తెదేపా అధ్యక్షులు మత్సేటి శివ సత్య ప్రసాద్, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ వేమన నారాయణ గౌడ్, ఏపీఐఐసీ డైరెక్టర్ మార్గాన్ని సత్యనారాయణ, కడియం మండల తెదేపా అధ్యక్షులు వెలుగుబంటి రఘురాం, గంగిన హనుమంతరావు, చప్పా చిన్నారావు, తలారి మూర్తి, నిమ్మలపూడి రామకృష్ణ, పిల్ల తనూజ, దుద్దుపూడి రమేష్, బొప్పన నానాజీ, మట్ట శ్రీను, శీలం గోవిందు, రొంపిచర్ల ఆంటోనీ, పాఠంశెట్టి రాంజీ, ముప్పిడి రాంబాబు, బొప్పన శ్రీను, పుక్కళ్ల రాజు, చిచ్చారి సుబ్బారావు, గుర్రపు సత్యనారాయణ, తూము శ్రీను, సురపురెడ్డి భరత్ కుమార్, నాగిరెడ్డి రామకృష్ణ, మర్రెడ్డి రమేష్, పాతూరు రాజేష్, వరగోగుల వెంకటేశ్వరరావు, చెక్కపల్లి మురళీకృష్ణ, కోరాడ వెంకటేష్, ఎమ్మెస్సార్ శ్రీను, కేదారి, లాజర్, కక్కల రమేష్, చిట్టిబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# గొలుగొండలో గొంతెండుతున్న ఉపాధి కూలీ.. పది వారాలుగా అందని ఉపాధి హామీ వేతనాలు!

-మండుటెండలో కాయకష్టం చేసినా తప్పని కడగండ్లు

-ఆకలి కేకలతో అల్లాడుతున్న వందలాది కుటుంబాలు.

-పెరిగిన అప్పుల భారం - తక్షణమే బకాయిలు చెల్లించకుంటే ఉద్యమం తప్పదని కూలీల హెచ్చరిక.

**గొలుగొండ ఏప్రిల్ 19 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలంలో ఉపాధి హామీ వేతనదారుల పరిస్థితి రోజురోజుకూ దయనీయంగా మారుతోంది. మండుటెండలను సైతం లెక్కచేయకుండా, కుటుంబ పోషణే ధ్యేయంగా కూలీలు కష్టపడుతున్నప్పటికీ,సుమారు పది వారాలుగా వారికి రావాల్సిన వేతనాలు మాత్రం అందడం లేదు. ప్రభుత్వ నిధులు సకాలంలో మంజూరు కాకపోవడంతో, రెక్కాడితే గానీ డొక్కాడని వందలాది కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. కాయకష్టం చేసి కడుపు నింపుకుందామనుకున్న కూలీల ఆశలు, వేతనాల జాప్యంతో ఆవిరైపోతున్నాయి. తమకు రావాల్సిన కూలీ డబ్బుల కోసం ఎదురుచూస్తున్నా ఫలితం లేకపోవడంతో వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఉన్న అప్పులకు వడ్డీలు కట్టలేక, పిల్లల చదువులు మరియు నిత్యావసరాలకు ఇబ్బందులు పడుతూ వారు అల్లాడిపోతున్నారు. ప్రభుత్వం నుండి నిధుల విడుదల ప్రక్రియలో జరుగుతున్న జాప్యం కూలీల పాలిట శాపంగా మారింది. ఈ దుస్థితిపై ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం మరియు సంబంధిత శాఖల అధికారులు తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉంది. నిలిచిపోయిన వేతన బకాయిలను యుద్ధప్రాతిపదికన విడుదల చేసి, పేద కూలీల కష్టాన్ని వారి ఖాతాల్లో జమ చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.ప్రభుత్వం మరియు అధికారుల నిర్లక్ష్యం ఇలాగే కొనసాగితే, రాబోయే రోజుల్లో ఆందోళనలు ఉధృతం చేస్తామని కూలీలు హెచ్చరిస్తున్నారు.

# సీఎం చంద్రబాబు ను మర్యాదపూర్వకంగా కలిసిన చైర్మన్ గీతాలక్ష్మీ

నిడదవోలు నియోజకవర్గం లో మహిళల్ని మరింత బలోపేతం చేయాలని

ఆదేశించిన ముఖ్యమంత్రి చంద్రబాబు









**ఏప్రిల్ 19 (అఖండ భూమి న్యూస్):** నిడదవోలు నియోజకవర్గం లో పార్టీ కార్యక్రమంలో సురుగ్గా పాల్గొంటున్నా గీతాలక్ష్మి కు అభినందనలు తెలియజేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ కష్ట కాలం నుంచి పార్టీ వెన్నంటు నడిచిన గీతాలక్ష్మి నిడదవోలు నియోజకవర్గం ఇంచార్జ్ శేషారావు ఆధ్వర్యంలో పార్టీ కష్ట కాలం నుంచి ఈరోజు వరకు నువ్వు పని చేసిన పనితీరు నువ్వు పార్టీ కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొంటారని నిడదవోలు టిడిపి ఇన్చార్జ్ శేషరావు మరియు టిడిపి ముఖ్య నాయకులు సీఎం చంద్రబాబు తెలియజేశారు నువ్వు పార్టీకి ఒక మహిళగా నువ్వు పని చేసిన తీరు పార్టీ మరవలేనిదని పార్టీలో ముఖ్యమైన పదవులు అందజేసే విధంగా రాష్ట్ర యువ నాయకుడు మంత్రివర్యులు నారా లోకేష్ దృష్టికి కూడా తీసుకువెళ్లామని శేషారావు తెలియజేశారు నువ్వు గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలపరచడానికి ఎంతో కృషి చేస్తూ మరింత సురుగ్గా పనిచేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వుండవల్లి వారి రజస్వల వేడుకలో పాల్గొన్న డాక్టర్ చల్లా



**ఆలమూరు,ఏప్రియల్ 19(అఖండ భూమి న్యూస్):** ఆలమూరులో ఆదివారం ఎస్వీ ఫంక్షన్ హాల్లో జరిగిన వుండవల్లి మురళీమోహన్(కేబుల్ మురళీ),హరితేజ దంపతుల ముద్దుల కుమార్తె రిక్విత రజస్వల వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి, దీవించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు.ఈ కార్యక్రమంలో చల్లా నానాజీ, చల్లా భూషణం, చల్లా సుధీర్ కుమార్,ఎలుగుబంట్ల సాయిబాబు,ఎలుగుబంట్ల బూరయ్య,సామంతుల నాని,ఎరుకొండ గణేష్,లంకే వెంకటరెడ్డి,శ్రీపతి వీర్రాజు,వెత్సా శ్రీనివాసు,రావూరి శివ,నార్గని సెంథిల్ కుమార్,గుబ్బల ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు.





**కొయ్యూరు, అల్లూరి జిల్లా ఏప్రిల్ 19 (అఖండ భూమి న్యూస్):** ప్రజలను మోసం చేస్తున్న సైబర్ నేరాల పట్ల యువతి,యువకులు అప్రమత్తంగా ఉండాలని రోడ్డు భద్రత పాటిస్తూ హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయరాదని సర్కిల్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాసరావు అన్నారు. కొయ్యూరు వారపు సంతలో ఆదివారం ఇక్కడ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఎస్ ఐ శ్రీనివాస్ ఆశ్వర్యంలో సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజనులతో సమావేశం అయ్యారు. ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు ఎక్కువగా పెరిగిపోయి వాట్సాప్ ద్వారా వివిధ రకాలుగా మోసాలకు పాల్పడుతూ నష్టపర్చుతున్న నేపథ్యంలో యువత జాగ్రత్త వహించాలని తెలిపారు.యువకులకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ప్రమాదాల నివారణపై హెల్మెట్ ధరించటం కోసం కలిగే ప్రయోజనాలను అవగాహన కల్పించారు. వాహనాలకు తప్పని సరిగా బీమా ఉండాలని దాని వల్ల కలిగే ఆర్థిక ప్రయోజనాలను యువతకు వివరించారు. చెడు అలవాట్లుకు దూరంగా ఉండాలని, వ్యసనాల వల్ల జీవితాలు నాశనమవుతాయని చేయించారు. ఎస్ ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ గంజాయి వంటి మారక ద్రవ్యాల జోలికి పోవద్దనీ, భవిష్యత్ కోసం మంచి అలవాట్లను కలిగి విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపర్చుకోవాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్పీ పోలీసులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం...!!ముచ్చుమర్రి ఎస్సై

ముచ్చుమర్రి ఎస్.ఐ హెచ్చరిక...!!

బాల్య వివాహాలు చేయరాదు..!!

సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలి...!!

శాంతి భద్రతలకు వికాసం కలిగించే కఠిన చర్యలు తీసుకుంటాం...!!

20 మేక్ డోవల్స్ బాటిల్స్ స్వాధీనం..!!

డోర్ టు డోర్ కాటన్ అండ్ సెర్చ్...!!

ప్రతి ఒక్కరు హెల్మెంట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి...!!




**నందికొట్కూరు ఏప్రిల్ 19 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా,నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముచ్చుమర్రి ఎస్సై ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు సంకిరేని పల్లె గ్రామంలో కార్డన్ ఢ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది.సంకిరేణి పల్లె గ్రామానికి చెందిన చిన్న నరసింహులు వద్ద నుండి 20 మెక్‌డోవెల్స్ క్వార్టర్ బాటిళ్లు స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేయడమైనది.అనంతరం గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించి సైబర్ నేరాలు,బాల్య వివాహాలు,మహిళల రక్షణ హక్కులు,శక్తి యాప్ వినియోగం,హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యత వంటి అంశాలపై అవగాహన కల్పించడమైనది.చిన్న చిన్న విషయాలకు గొడవలు పడి స్టేషన్ల చుట్టూ కోర్టుల చుట్టూ తిరగబోతొని ఆయన ప్రజలను సూచించారు.గొడవలు పడడం వల్ల మీ కుటుంబాలు ఇబ్బందులు పడతాయి మీ పిల్లలు చాలా ఇబ్బందులు పడతారు.కావున ఎవరు గ్రామాలలో చిన్నచిన్న విషయాలు గొడవ పడరాదని ఆయన తెలియజేశారు.ఎవరైనా సరే శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారి పైన కఠిన చర్యలు చేసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి బీ.సీ జనార్దన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే గిత్త..!!



**నందికొట్కూరు ఏప్రిల్ 19 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీలో ఎంతో ప్రతిష్టాత్మకమైన పొలిట్ బ్యూరో గా నియమితులైన రాష్ట్ర రోడ్లు భవనాలు,మౌలిక సదుపాయాలు,పెట్టుబడుల శాఖ మంత్రి వర్యులు బీ.సీ జనార్ధన్ రెడ్డిని బనగానపల్లెలో తన నివాసంలో ఆదివారం రోజు నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త.జయసూర్య మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పగిడ్యాల మండలం టి.డి.పి కన్వీనర్ పలుచాని.మహేశ్వర్ రెడ్డి,టి.డి.పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్తు చౌర్యం పై కేసులు



**కాట్రేనికోన, ఏప్రిల్ 19 (అఖండ భూమి న్యూస్):** గచ్చకాయలు పోరా గ్రామ సమీపంలో ఉన్న ఆక్వా చెరువులకు సంబంధించి గత కొన్ని సంవత్సరాలుగా అక్రమ విద్యుత్తు చౌర్యం జరుగుతుంది. ఈ విషయమై విజిలెన్స్ అధికారులు ఆదివారం తనిఖీలు నిర్వహించారు. చౌర్యం జరుగుతున్నట్లు గుర్తించారు. పీవీవి సత్యనారాయణ ఈ ఈ, ఏ మురళి డి ఈ, వి భరత్ కుమార్ ఏ ఈ లు ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. ఐదుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేశారు. సుమారు రెండు లక్షలు పెనాల్టీ విధించారు.

# మహా కుంభాభిషేకం మహాశక్తి సంపన్నం: శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి



**( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి: సిహెచ్ రాంబాబు. చెరుకుపల్లి, ఏప్రిల్ 19, అఖండ భూమి న్యూస్)** గోవాడ గ్రామంలోని శ్రీ గంగా పార్వతీ సమేత బాల కోటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న మహా కుంభాభిషేకం నాలుగో రోజు ఆదివారం హోమాలు, యజ్ఞాలు, యాగాలు ఆలయ అర్చకులు చావలి శ్రీధర్ శర్మ పండిత బృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాలకు శ్రీ విద్యాపీఠం పెనుగొండ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి బాలస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని అనుగ్రహ భాషణం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహా కుంభాభిషేకంలో కుంభ శాంతి చేసి దేవాలయాన్ని పున రుజ్జీవింపచేసి ప్రతికూలతలు తొలగి మహా శక్తివంతం అవుతుందన్నారు.తద్వారా స్వామి వారి అనుగ్రహం అందరి పైన ,చుట్టుప్రక్కల ప్రాంతాల నదులు ,పంట పొలాల పైన కలిగి శుఖశాంతులు కలుగుతాయని, మహా కుంభాభిషేకం ద్వారానే ఇది సాధ్యమవుతుందని స్వామీజీ తెలిపారు. ఆలయ చైర్మన్ పావులూరు రమేష్ మాట్లాడుతూ సోమవారం ఉదయం 10 గంటలకు మహా కుంభాభిషేకం పరిపూర్ణం సందర్భంగా చుట్టు ప్రక్కల ప్రాంతాల్లోని భక్తులందరూ విచ్చేసి కుంభాభిషేకాన్ని తిలకించి తీర్థప్రసాదాలు, అన్నదానం స్వీకరించాలని కోరారు. కార్యక్రమాలను ఆలయ ఈవో మంతెన శ్రీనివాస వర్మ పర్యవేక్షించగా కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల టిటిడి దాస సాహిత్య ప్రాజెక్ట్ అధ్యక్షులు గడ్డిపాటి శ్రీనివాసరావు, మాజీ చైర్మన్ పావులూరి సుబ్బారావు, ఆలపాటి రమాదేవి ,ఉప్పల పద్మ ,ఆధ్యాత్మికవేత్త పావులూరి వరలక్ష్మి, చుట్టుప్రక్కల ప్రాంతాల్లోని హరే శ్రీనివాస భజన సంఘాల సభ్యులు ,భజన సంఘాలు భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణకు భక్తుల విరాళం




**శ్రీశైలం ఏప్రిల్ 19 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణకు రమేష్ బాబు , హైదరాబాద్ వారు ఈ అన్నప్రసాదవితరణ పథకానికి విరాళం రూ. 1,00,000/- లను అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె. శివప్రసాదుకు అందజేశారు. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

# పిడుగురాళ్లలో శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు ప్రారంభం..



**మాచవరం ఏప్రిల్ 19 (అఖండ భూమి న్యూస్):** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకల సందర్భంగా పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణంలోని జానపాడు రోడ్డులో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వర అమ్మవారి దేవస్థానంలో ప్రారంభమైన పూజా కార్యక్రమాలు.. ఈ సందర్భంగా ఈరోజు జరిగిన గోమాత పూజా కార్యక్రమం అనంతరం అమ్మవారి పూజలు.. ముందుగా ఆర్యవైశ్య ప్రముఖులంతా కలిసి గోమాత పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అమ్మవారి పూజా కార్యక్రమాలు.. వాసవి అమ్మవారి జండా ఏర్పాటు చేయడం నిర్వహించారు. ఈ కార్యక్రమాల అనంతరం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. దేవస్థానం కమిటీ వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న పిడుగురాళ్ల పట్టణ ప్రముఖ ఆర్యవైశ్య నాయకులు మరియు వ్యాపారులు. భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అల్పాహారాన్ని అందించిన ఆలయ కమిటీ వారు.

# భారీ వర్షానికి ఇల్లు పై చెట్టు కూలి నష్టం



**జి.మాడుగుల, ఏప్రిల్ 19 (అఖండ భూమి న్యూస్):** మండలంలో ఆదివారం కురిసిన భారీ వర్షం, ఈదురుగాలులతో కోరాపల్లి గ్రామంలో సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రాములమ్మ ఇంటిపై భారీ చెట్టు కూలి పడింది. ఈ ఘటనలో పెద్ద ప్రమాదం తృటిలో తప్పింది. గాలివాన ప్రభావంతో చెట్టు విరిగి ఇంటిపై పడటంతో రేకులు, గోడలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. అదృష్టవశాత్తూ ఎవరికీ గాయాలు కాలేదు. సమాచారం అందుకున్న స్థానికులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని చెట్టును తొలగించే పనులు చేపట్టారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నిలిపిన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. ఎమ్మెల్యే యరపతినేని



**మాచవరం ఏప్రిల్ 19 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నిలిపిన వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఒక్కడేనని గురజాల ఎమ్మెల్యే య రపతినేని శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. 1994 ముందు ఫ్యాక్షన్ లో ఉన్న నియోజకవర్గాన్ని ఈరోజు అభివృద్ధి పదంలో ముందుకు వెళ్తుందంటే చంద్రబాబు నాయుడు ఆశీస్సులు అన్నారు అదేవిధంగా నారా లోకేష్ కూడా గురజాల నియోజకవర్గం లో అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తున్నారని గురజాల నియోజకవర్గం తరపున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఆ వెంకటేశ్వర స్వామి నిండు నూరేళ్లు ఇవ్వాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. కార్యకర్తల సంక్షేమ నిధికి చనిపోయిన కుటుంబానికి దేశంలో ఏ పార్టీ మాత్రమే కార్యకర్తల సంక్షేమం ఏర్పాటు చేసింది అన్నారు. నూతన రాజధాని అమరావతి నిర్మాణం పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయటం అలాగే స్టీల్ ప్లాంట్ కొత్తవి రాష్ట్రంలో తీసుకురావడం ఇవన్నీ చంద్రబాబు నాయుడు విజన్ కు నిదర్శనం అన్నారు

# వైసీపీ నేత నాగం దొరబాబు కు దాడిశెట్టి రాజా పరామర్శ



**తుని ఏప్రిల్ 19 (అఖండ భూమి న్యూస్):** హైదరాబాదులో గొంతు ఆపరేషన్ చేయించుకుని ప్రస్తుతం తుని మండలం ఎన్ చామవరంలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న వైసిపి నేత నాగం దొరబాబుని మాజీ మంత్రి కాకినాడ జిల్లా వైసిపి అధ్యక్షులు దాడిశెట్టి రాజా పరామర్శించారు ఆరోగ్య పరిస్థితి అడుగి తెలుసుకున్నారు విశ్రాంతి తీసుకుని సంపూర్ణ ఆరోగ్యంతో యుదా విధిగా పార్టీ కార్యక్రమంలో పాల్గొనాలని రాజా అకాంక్షించారు

# గుడాల శ్రీలత రాంబాబు,విజయలక్ష్మి వెంకటరత్నంలకు జై భీమ్ యూత్ సభ్యులు ఘన సన్మానం

### అంబేద్కర్ సాక్షిగా పౌర సేవలకు ఘన సత్కారం
### స్వర్గీయ గుడాల చిట్టిబాబు సేవలు స్మరించుకున్న పలువురు

**కిర్లంపూడి(అఖండభూమి న్యూస్ ఏప్రిల్ 19 ) :** కిర్లంపూడి ఎస్సీ పేటలోని అంబేద్కర్ భవనం వద్ద జగపతినగరం,ప్రత్తిపాడు తాజా మాజీ సర్పంచులు గుడాల శ్రీలత రాంబాబు,గుడాల విజయలక్ష్మి వెంకటరత్నం తమ ఐదేళ్ల ప్రజా పాలన విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో అట్టహాసంగా పౌర సన్మానం నిర్వహించారు.ముందుగా ముఖ్య అతిథులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జై భీమ్ యూత్ సభ్యులు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి,పారదర్శక పరిపాలనలో ఈ ఇద్దరు సర్పంచ్‌లు చూపిన కృషిని కొనియాడారు.ప్రజల సమస్యలను తమవిగా భావించి పని చేసిన నాయకత్వం అరుదు అని కొనియాడారు.ముఖ్యంగా తాగునీరు,రోడ్లు,పారిశుధ్యం,మౌలిక వసతులు వంటి కీలక అంశాల్లో సాధించిన పురోగతిని విశేషంగా ప్రశంసించారు.ఈ సందర్భంగా సభకి విచ్చేసిన ప్రతి ఒక్కరూ స్వర్గీయ గుడాల చిట్టిబాబు సేవలు స్మరించుకున్నారు.భవిష్యత్తులో వారు మరెన్నో పదవులు అధిరోహించాలని వక్తలు ఆకాంక్షించారు.రాంబాబు,వెంకటరత్నంలు తమ తండ్రి స్వర్గీయ గుడాల చిట్టిబాబు మార్గంలో నడుస్తూ ఆయా గ్రామాల అభివృద్ధికి కృషి చేసారన్నారు.సన్మానితులు మాట్లాడుతూ "అంబేద్కర్ చూపిన




మార్గంలోనే ప్రజాసేవ కొనసాగించాం.ప్రజల నమ్మకం,సహకారమే మా బలం" అని తెలిపారు.భవిష్యత్తులో కూడా గ్రామాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జై భీమ్ యూత్ సభ్యులు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సర్పంచ్‌లకు శాలువాలు, పూలమాలలతో ఘన సత్కారం చేశారు.అలాగే ఎస్సీ పేట పెద్దలు మాజీ ఎంపీపీ మూరా సహదేవుడు,బంగారు సింహాచలంలను కూడా జై భీమ్ యూత్ సభ్యులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు చదరం చంటిబాబు,తూము కుమార్,కుర్ల చినబాబు,గౌతు చినబాబు,కాళ్ల





వెంకటేష్,ప్రత్తిపాడు మాజీ సర్పంచ్ మూరా ప్రసాద్,శేరు కృష్ణ,మూరా సత్తిబాబు,పురం హరీష్,సాదే ఏసుబాబు,కట్టు నానిబాబు,విక్రమ్,సురేష్,జై భీమ్ యూత్ సభ్యులు,జగపతినగరం, ప్రత్తిపాడు గ్రామ పంచాయతీల తాజా మాజీ వార్డు సభ్యులు,అధిక సంఖ్యలో ప్రజలు హాజరై పౌర సన్మానం కార్యక్రమంలో పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

### ఎమ్మెల్సీ సోము వీర్రాజు

ఆదివారం శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) చెక్కులను లబ్ధిదారులకు, వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.





**రాజమహేంద్రవరం ఏప్రిల్ 19 (అఖండ భూమి న్యూస్):** ఈ సందర్భంగా సోము వీర్రాజు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అత్యవసర వైద్య చికిత్సలు, ప్రమాదాలు, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు తక్షణ ఆర్థిక సాయం అందించడం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న వారికి ప్రభుత్వం అండగా నిలుస్తూ, వారి జీవితాల్లో భరోసా కల్పించేందుకు ఈ నిధి కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.ప్రజలు అవసరమైన సమయంలో సిఎంఆర్ఎఫ్‌ను వినియోగించుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తూర్పు గోదావరి జిల్లాకు చెందిన అంబటి తిరుమలరావు, పాపా, గిరిశమ్మ తదితరులకు మొత్తం రూ. 5,18,070 విలువైన ఎనిమిది చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వానికి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్ముల దత్తు, పిక్కి నాగేంద్ర, కురగంటి సతీష్, బి. వెంకటేష్, స్థానిక నాయకులు, అధికారులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# లక్ష్మీనరసింహస్వామి వారిని తాకిన సూర్యకిరణాలు



**మాచవరం ఏప్రిల్ 19 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం మొర్జంపాడు గ్రామంలోని లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయంలో ఆదివారం స్వామివారిని సూర్యకిరణాలు తాకాయి. ఆలయ పూజారి రామా నాయక్ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూలతో సుందరంగా అలంకరించి భక్తుల దర్శనార్థం ఉంచారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు అనంతరం భక్తులకు ఆలయ పూజారి ప్రసాదాలు పంపిణీ చేశారు

# అల్లు గుండు గ్రామంలో నూతన ఆలయం

## సుంకులమ్మ విగ్రహ ప్రతిష్ట ప్రతిష్టా ...

## ధ్వజస్తంభ శిఖర ప్రతిష్ట మహోత్సవములు..





**వెల్దుర్తి, ఏప్రిల్ 20 (అఖండ భూమి):** మండల పరిధిలోని అల్లు గుండు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయానికి సంబంధించిన ప్రతిష్టా మహోత్సవాలు ఘనంగా నిర్వహించ బడుతున్నాయి. ఈ నెల 18 నుండి 20 వరకు మూడు రోజులపాటు భక్తిశ్రద్ధలతో వివిధ కార్యక్రమాలు జరుగుతున్నాయి. 18వ తేదీన జలాధివాసం, స్వస్తి కార్యక్రమాలతో ప్రారంభమైన ఈ మహోత్సవాలు, 19వ తేదీన ధాన్యాధివాసం, సాయ్యాధివాసం కార్యక్రమాలతో కొనసాగాయి. సోమవారం వేద పండితుల సమక్షంలో చండీ హోమం ఘనంగా నిర్వహించబడింది. 20వ తేదీన ముఖ్య కార్యక్రమంగా సుంకులమ్మ విగ్రహ ప్రతిష్ట, పోతురాజు ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట, శిఖర ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అనంతరం పూర్ణాహుతి చేసి, భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ మహోత్సవాలకు గ్రామ ప్రజలు, పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తి భావంతో పాల్గొంటున్నారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని, గ్రామ పెద్దల సమక్షంలో ఉత్సాహభరితంగా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

# పాకిస్థాన్ జెండాలు.. ఫ్లిప్‌కార్ట్, అమెజాన్‌కు కేంద్ర ప్రభుత్వ నోటీసులు!




కేంద్ర వినియోగదారుల సంరక్షణ అధికార సంస్థ అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, ఉబుయ్ వంటి ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లకు నోటీసులు జారీ చేసింది. పాకిస్తాన్ జెండాలు, సంబంధిత వస్తువుల అమ్మకాలను వెంటనే నిషేధించాలని ఆదేశించింది. పాకిస్తాన్‌తో ఉన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ చర్య తీసుకున్నారు. జాతీయ భావాలకు విరుద్ధంగా ఉన్న వస్తువులను తొలగించాలని ప్లాట్‌ఫామ్‌లను కోరింది. పాకిస్తానీ జెండాలు, పాక్ సంబంధిత వస్తువుల అమ్మకాలపై అమెజాన్ ఇండియా, ఫ్లిప్‌కార్ట్, ఉబుయ్ ఇండియా, ఎట్సీ వంటి ప్రధాన ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లకు సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ బుధవారం నోటీసులు జారీ చేసింది. అటువంటి వస్తువులు ఉంటే వెబ్‌సైట్ నుంచి వెంటనే తొలగించి, జాతీయ చట్టాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని ప్లాట్‌ఫామ్‌లను ఆదేశించినట్లు కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. దీనికి సంబంధించిన ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఏప్రిల్ 22న జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో ఒక నేపాలీ జాతీయుడు సహా 26 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయిన తరువాత పాకిస్తాన్‌తో ఉద్రిక్తతల పెరిగిన విషయం తెలిసిందే. ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం మే 7 తెల్లవారుజామున పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని 'ఆపరేషన్ సిందూర్'ను చేపట్టింది. ఈ ఆపరేషన్లో 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు. అంతకుముందు భారతదేశంలో పనిచేస్తున్న ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో పాకిస్తాన్ జెండాలు, ఇతర వస్తువుల అమ్మకాలను నిషేధించాలని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ కేంద్ర వాణిజ్య మంత్రి పియూష్ గోయల్, ప్రహ్లాద్ జోషిలను కోరింది. భారతదేశం ప్రత్యర్థిపై 'ఆపరేషన్ సిందూర్'ను ప్రారంభించినప్పటికీ, పాకిస్తాన్ జెండాలు, వస్తువులను ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో జాబితా చేయవచ్చని పరిశ్రమ కేంద్ర మంత్రికి రాసిన లేఖలో రాసింది. మన జాతీయ భావాలు, సార్వభౌమాధికారం మూలాన్ని తాకే విషయంపై నా తీవ్ర ఆందోళనను వ్యక్తం చేయడానికి ఈ లేఖ రాస్తున్నట్లు తెలిపారు. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ప్రధాన ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో పాకిస్తాన్ జెండాలు, లోగో ఉన్న మగ్గులు, టీ-షర్టులు బహిరంగంగా అమ్ముడవుతున్నాయని వెలుగులోకి వచ్చింది అని జాతీయ అధ్యక్షుడు భారతీయ మంత్రి గోయల్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. మన సాహసోపేతమైన సాయుధ దళాలు పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా జాతీయ ప్రాముఖ్యత కలిగిన ఆపరేషన్ సిందూర్‌లో చురుకుగా నిమగ్నమై ఉన్నప్పటికీ ఈ ఆందోళనకరమైన పరిస్థితి బయటపడుతుంది అని ఆయన అన్నారు. మన దేశాన్ని కాపాడుకోవడానికి మన సైనికులు అసమానమైన ధైర్యం, త్యాగాలను ప్రదర్శిస్తున్న సమయంలో శత్రు దేశాన్ని సూచించే వస్తువులను అమ్మడం అసహ్యకరమైనది మాత్రమే కాదు, పూర్తిగా ఆమోదయోగ్యం కాదని ఆ సంస్థ తెలిపింది. ఈ నేపథ్యంలో భారతదేశంలో పనిచేస్తున్న అన్ని ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో పాకిస్తానీ జెండాలు, లోగోలు, ఇతర సంబంధిత వస్తువుల అమ్మకాలను వెంటనే నిషేధించాలని ఈ-కామర్స్ సంస్థలకు ఆదేశాలు జారీ చేయాలని భారత ప్రభుత్వాన్ని కోరింది.

దళపతి విజయ్ నటిస్తున్న చిట్ట చివరి సినిమా జననాయగన్ సంక్రాంతి 2026 బరిలో దిగనుంది.



# స్టార్ హీరోల భారీ ఈవెంట్లకు అనుమతి లేదా?

దళపతి విజయ్ నటిస్తున్న చిట్ట చివరి సినిమా జననాయగన్ సంక్రాంతి 2026 బరిలో దిగనుంది. ఆ మేరకు నిర్మాతల నుంచి అధికారికంగా తేదీ ఖరారైన సంగతి తెలిసిందే. తాజాగా ఈ సినిమా ఆడియో రిలీజ్ వెన్యూ ఫైనల్ అయింది. అయితే అందరూ ఊహిస్తున్నట్టు ఇది ఏ చెన్నై లేదా మధురైలో జరుగుతున్న ఈవెంట్ కానేకాదు. దీనిని ఏకంగా దేశం దాటించారు. మలేషియాలో ఈ ఆడియో వేడుకను నిర్వహించనున్నట్టు ప్రకటించడం అందరినీ ఆశ్చర్యపరిచింది. %ూశ్రీంశీ =ము౦% - అనుపమకు అలా అనడం నచ్చలేదా? అయితే విజయ్ కి ఈ పరిస్థితి రావడానికి కారణం గత పొలిటికల్ ఈవెంట్లో జరిగిన తొక్కిసలాట. దాని ఫలితంగా పదుల సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు మరణించడమే దీనికి కారణం. ఇలాంటి ప్రమాదాలు రిపీట్ కాకుండా తమిళనాడు ప్రభుత్వం దళపతి విజయ్ ఈవెంట్ లను ఇక్కడ స్థానికంగా నిర్వహించడానికి అభ్యంతరాలు చెబుతోంది. ఓవైపు జననాయగన్ సినిమాతో తన సినీకెరీర్ ని విడిచిపెట్టి పూర్తిగా రాజకీయాల్లో నిమగ్నమవ్వడానికి, తన టీవీకే (తమిళగ వెట్రి కజగం) పార్టీని బలోపేతం చేయడానికి విజయ్ పూనుకోనున్నాడు. అందుకే హెచ్.వినోద్ తెరకెక్కిస్తున్న జననాయగన్ రిలీజ్ ఎంతో ఎమోషన్ తో ముడిపడినది. ఈ వేదికపై విజయ్ పొలిటికల్ స్టంట్ పెద్ద ఎత్తున ఆవిష్కృతం కానుంది. వీడియో :మతి పోగొట్టే బికినీ బ్యూటీ ఈ ఏడాది డిసెంబర్ 27న మలేషియాలో ఆడియో విడుదల జరుగుతుందని చిత్ర నిర్మాతలు ప్రకటించగానే ఆ దేశంలో ఉన్న విజయ్ అభిమానులు ఎంతో ఎమోషనల్ అయ్యారు. చాలా మంది కన్నీటి పర్యంతం అయ్యారు. దాదాపు మూడేళ్ల తర్వాత మరోసారి ఆడియో ఈవెంట్ పేరుతో విజయ్ మలేషియాలో అడుగుపెడుతుండడం అక్కడి ఫ్యాన్స్ ని కన్నీళ్లు పెట్టించింది. దీనికి తోడు అతడి జీవితంలో చిట్టచివరి ఆడియో చిట్ట చివరి సినిమా కూడా ఇదే కావడంతో ఎమోషన్ పీక్స్ కి చేరుకుంది. మోస్ట్ అవైటెడ్ ఈవెంట్ కౌలాలంపూర్‌లోని బుకిట్ జలీల్ స్టేడియంలో అధికారికంగా జరగనుంది. స్టూడియోపై నింద.. వివరణ ఇచ్చిన సురేష్ ప్రొడక్షన్స్ చ%ూఅమూుర్ఞుఅవ% - జననాయగన్ ఆడియో లాంచ్ ఈవెంట్ అంటూ ఈపాటికే తమిళనాడు, మలేషియాలో సందడి పరాకాష్టకు చేరుకుంది.. అయితే ఈ ఈవెంట్ ని గ్రాండ్ సక్సెస్ చేసేందుకు విజయ్ అభిమానులు పెద్ద ఎత్తున ప్లాన్ చేస్తుండడం ఆసక్తిని కలిగిస్తోంది. భారతదేశంలో మరో హీరోకి మలేషియాలో ఈ రేంజు ఫాలోయింగ్ లేనేలేదని నిరూపించడానికి, అలాగే విదేశీ గడ్డపైనా అసాధారణ హీరోగా విజయ్ ని ఎలివేట్ చేయడానికి మలేషియా ఈవెంట్ వేదిక కానుంది. ఈ వారం ఓటీటీలో వచ్చిన సినిమాలు, సిరీస్‌లు ఇవే..! ఇక అధికార పక్షం నాయకులు విజయ్ ప్రతి యాక్టివిటీని అణచి వేసేందుకు కుయుక్తులు పన్నుతున్నందున, జననాయగన్ ఆడియోకి అనుమతి లభించడం అంత సులువు కాదు. అక్కడ అధికారులను బతిమాలుకోవడం కూడా విజయ్ బృందానికి ఆసక్తి లేదు. పైగా ఈవెంట్లో మునుపటి తొక్కిసలాట మరోసారి రిపీటైతే అది రాజకీయంగా మరింత పెద్ద సమస్యకు దారి తీయవచ్చని కూడా విజయ్ టీమ్ భావించినట్టు తెలిసింది. ఇక మలేషియాలో ఆడియో లంచ్ పై అంచనాను పెంచడానికి మేకర్స్ అందంగా రూపొందించిన వీడియో మాంటేజ్‌ను ఆవిష్కరించారు. ఇది ఫ్యాన్స్ లోకి వేగంగా దూసుకెళ్లింది. మాంటేజ్ విజయ్ పాపులర్ మూవీస్ నుంచి అతడి లుక్స్ అన్నిటినీ రివీల్ చేస్తుంది. ఖుషి, గిల్లి, సచ్చీన్, పోకిరి, వెట్టైకరన్, తుప్పాకి, థెరి, మెర్సల్, బిగిల్, మాస్టర్, లియో వరకు ప్రతి సినిమా నుంచి విజయ్ లుక్స్ ని రివీల్ చేస్తూ సాగిన మాంటేజ్ ఫ్యాన్స్ లో ఉత్కంఠను పెంచింది. ఈ వీడియోలో మలేషియా అభిమానులు విజయ్ తమకు ఎంత ఇష్టమో వ్యక్తిగత స్టోరీలు చెప్పడం కూడా ఆకట్టుకుంది. ఇక ఆడియో వేడుకలో దళపతి అభిమానుల ఎమోషన్ దృష్ట్యా, వారంతా వంద బకెట్ల కన్నీరు కార్చినా ఆశ్చర్యపోనవసరం లేదని ఇప్పటికే అంతా భావిస్తున్నారు. ఒక ఫ్యాన్ తాను చిన్నప్పటి నుంచి విజయ్‌ని ఎంతగా ప్రేమిస్తాడో గుర్తుచేసుకున్నాడు - అన్నను ఎవరు ఇష్టపడరు? అని అన్నాడు. మరొకరు ఆయనను జీవితాంతం స్ఫూర్తిదాయకంగా నిలుస్తాడని అభివర్ణించారు. ఒక యువతి తనకు కుటుంబం లేదని, విజయ్‌ను తన సోదరుడిగా భావిస్తానని వెల్లడించింది. తన కష్ట సమయాల్లో బయటపడటానికి సహాయం చేసిన దళపతి మాటలను ప్రశంసించింది. %-%జన నాయగన్%-%లో విజయ్ తో పాటు బాబీ డియోల్, పూజా హెగ్డే, మమిత బైజు, ప్రకాష్ రాజ్, గౌతమ్ వాసుదేవ్ మీనన్ తదితరులు నటించారు. కెవిఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కె. నారాయణ నిర్మించారు. ఈ చిత్రం 9 జనవరి 2026న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. జన నాయగన్ దళపతి విజయ్ సినీప్రయాణంలో చివరి అధ్యాయం కానుంది. అందుకే ఆడియో ఈవెంట్ చాలా భావోద్వేగాలకు వేదిక కానుంది.

# అనుపమకు అలా అనడం నచ్చలేదా?





ఏ భాషలోనైనా నాయికల ప్రాధాన్యత విషయంలో ఈ లైనప్ కనిపిస్తుంది. అయితే నాయికల్ని ఇలా డివైడ్ చేయడంపై నటి అనుపమ పరమేశ్వరన్ కు నచ్చనట్లు కనిపిస్తోంది.

కథ, పాత్రలను బట్టి ఒక సినిమాకు ఒక్కోసారి నలుగురు హీరోయిన్లు కూడా మేకర్స్ ఎంపిక చేస్తుంటారు.ఎంత మంది భామలున్నా? పాత్రలకంటూ కొంత ప్రాధాన్యత ఉంటుంది. దాన్ని బేస్ చేసుకుని ఫస్ట్ లీడ్..సెకెండ్ లీడ్..థర్డ్ లీడ్ గా డివైడ్ అవుతుంటాయి. సినిమాలో ముఖ్య నాయిక ఒకరు హైలైట్ అవుతారు. ఆ పాత్ర ఆరంభం నుంచి ముగింపు వరకూ హీరోతో పాటు ట్రావెల్ అవుతుంది. ఏ భాషలోనైనా నాయికల ప్రాధాన్యత విషయంలో ఈ లైనప్ కనిపిస్తుంది. అయితే నాయికల్ని ఇలా డివైడ్ చేయడంపై నటి అనుపమ పరమేశ్వరన్ కు నచ్చనట్లు కనిపిస్తోంది. వీడియో : మతి పోగొట్టే బికినీ బ్యూటీ పాత్రలో బలమే కీలకం: ఫస్ట్ లీడ్..సెకెండ్ లీడ్ అంటూ పిలవడం తనకు ఎంత మాత్రం నచ్చలేదంది. ఈ మద్య కాలంలో ఈ పదాలు ఎక్కువగా వినిపిస్తున్నాయంది. అవసరం లేని పదాలు అనవసరంగా వేస్తున్నారంది. %-% ప్రేమమ్ లో సాయిపల్లవి, మడోన్నా, నేను నటించాం. ముగ్గురు ఎవరి పాత్రలు వారు పోషించాం. మూడు కథకు సమానమైన పాత్రలే. వాటిలో ఫస్ట్ లీడ్..సెకెండ్ లీడ్ ఎలా సపరేట్ చేయగలరు? నిజంగా ముఖ్యమైంది పాత్రలో బలం మాత్రమే. పాత్రల నిడివి కి కూడా ప్రాధన్యత ఇవ్వాల్సిన పనిలేదని అభిప్రాయపడింది. మరి ఈ వ్యాఖ్యలపై మిగతా భామలు ఏమంటారో చూద్దాం. ఈ బ్యూటీ సౌత్ లో అన్ని భాషల్ని చుట్టేసింది. స్టూడియోపై నింద.. వివరణ ఇచ్చిన సురేష్ ప్రొడక్షన్స్ స్టార్ లీగ్ కి దూరంగానే కెరీర్: మాలీవుడ్ లో పరిచయమైన అమ్మడు అటుపై తమిళ్ లో లాంచ్ అయింది. అక్కడ నుంచి తెలుగు సినిమాలకు ప్రమోట్ అయింది. అనుపమ అందం, అభినయానికి పెద్ద హీరోయిన్ అవుతుందనుకున్నారంతా? కానీ కాలం కలిసి రాలేదు. స్టార్ లీగ్ లో చేరలేకపోయింది. కొన్ని చిత్రాల్లో హీరోయిన్ గా నటించగా? మరికొన్ని చిత్రాల్లో సెకెండ్ లీడ్స్ పోషించింది. అమ్మడి కెరీర్ మొత్తంగా చూస్తే సెకెండ్ లీడ్స్ ఎక్కువగా కనిపిస్తాయి. కొన్ని సినిమాల్లో కీలక పాత్రలు కూడా పోషించింది. ఓ రకంగా హీరోయిన్ గా రాని గుర్తింపు అమ్మడికి సెకెండ్ లీడ్స్ తీసుకొచ్చాయి. ఈ వారం ఓటీటీలో వచ్చిన సినిమాలు, సిరీస్‌లు ఇవే..! 2025లో ఆరు రిలీజ్ లతో: అవకాశాలు లేని సమయంలో? డిఫరెంట్ జానర్ చిత్రాలు అనుపమను ఆదుకున్నాయి. ఆరంభంలో గ్లామర్ పాత్రలకు నో చెప్పడంతో కెరీర్ పరంగా స్లో అయింది. కానీ ఆ విషయాన్ని కొన్నేళ్లకు గానీ గమనించలేకపోయింది. లక్కీగా అప్పటికి ఇండస్ట్రీలో ఉండటంతో సెకెండ్ ఛాన్స్ దక్కింది. ఈ ఏడాది ఇప్పటికే ఆరేడు సినిమాలతో ప్రేక్షకుల్ని అలరించింది. డ్రాగన్ కిష్కిందపురి బైసన్ లాంటి సినిమాలు మంచి విజయం సాధించాయి. జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ లో అనుపమ పాత్రకు మంచి పేరొచ్చింది.


# మతి పోగొట్టే బికినీ బ్యూటీ

ప్రస్తుతం ఈమె చేతిలో రెండు మూడు సినిమాలు ఉన్నాయని, మరికొన్ని చర్చల దశలో ఉన్నట్లుగా ఆమె సన్నిహితులు, మీడియా వర్గాల వారు అంటూ ఉన్నారు.






నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా నటించిన 'విజయదశమి' సినిమాతో తెలుగు సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ వేదిక. 2006లో తమిళ్ సినిమాలతో కెరీర్‌ను ఆరంభించిన ఈ అమ్మడు 2007లో తెలుగు సినిమాలో నటించింది. తెలుగులో ఈమె బాణం, దూరంగా దగ్గరగా సినిమాలతో పాటు పలు సినిమాల్లో నటించింది. కేవలం తెలుగు సినిమాల్లోనే కాకుండా ఈ అమ్మడు తమిళ్, మలయాళం, కన్నడం, హిందీ సినిమాల్లోనూ నటించింది. ఈ మధ్య కాలంలో తమిళ్, కన్నడ భాషల సినిమాలకు ఈమె పరిమితం అయింది. ఈ ఏడాది ఒక కన్నడం, ఒక తమిళ్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చి మెప్పించే ప్రయత్నం చేసింది. ప్రస్తుతం ఈమె చేతిలో రెండు మూడు సినిమాలు ఉన్నాయని, మరికొన్ని చర్చల దశలో ఉన్నట్లుగా ఆమె సన్నిహితులు, మీడియా వర్గాల వారు అంటూ ఉన్నారు. %ూశ్రీంశీ =ము౦% - ప్రేమ ఎంత ఖరీదైనది.. ఫ్రీ కార్ గిఫ్ట్ విజయదశమి హీరోయిన్ వేదిక... ఇన్‌స్టాగ్రామ్‌లో నాలుగు మిలియన్‌ల కంటే ఎక్కువ మంది ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న ఈ అమ్మడు సహజంగానే ఏ ఫోటో లేదా వీడియో షేర్ చేసినా వెంటనే వైరల్ అవుతూ ఉంటుంది. రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను, వీడియోలను ఈ అమ్మడు షేర్ చేయడం మనం చూస్తూ ఉంటాం. ఆకట్టుకునే అందంతో పాటు, సన్నని నాజూకైన బాడీ ఈమె సొంతం అని అభిమానులు అంటూ ఉంటారు. అలాంటి అందమైన వేదిక రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేయడంతో ఎప్పటికప్పుడు వైరల్ అవుతూ వార్తల్లో నిలుస్తోంది. కమర్షియల్ బ్రేక్ లేకున్నా వేదిక తన అందంతో ఇండస్ట్రీలో కొనసాగుతోందని అనే వారు చాలా మంది ఉన్నారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈమె అందమైన వీడియో వైరల్ అవుతోంది. ఇటీవల ఈమె బికినీ లో ఉన్న వీడియోను షేర్ చేసి గుండెజారి గల్లంతయ్యే విధంగా చేసింది. అనుపమకు అలా అనడం నచ్చలేదా? ఇన్‌స్టాగ్రామ్‌లో వేదిక బికినీ వీడియో... సాధారణంగానే వేదిక అందాల ఆరబోత చేస్తే చూపు తిప్పుకోలేం, అలాంటిది అందమైన ఈ అమ్మడు అంతకు మించి అన్నట్లుగా ఇలా అందాల ఆరబోత చేస్తూ, బికినీలో సర్‌ప్రైజ్ చేస్తే ఏమైనా ఉందా అని చాలా మంది నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. బ్లాక్ బికినీలో ఈ అమ్మడు సముద్రంపై చాలా అందంగా కనిపిస్తుంది. సాగర కన్య మాదిరిగా ఈ అమ్మడి యొక్క అందం ఆకట్టుకుంటుంది. స్వతహాగా అందమైన ఈ అమ్మడు ఈ వీడియోలో మరింత అందంగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఆకట్టుకునే అందంతో పాటు, బికినీలో ఈమె మరింత అందంగా కనిపిస్తోందని అంటున్నారు. వేదిక ఇంత అందంగా ఉన్నప్పటికీ ఆఫర్లు దక్కించుకోలేక పోవడంకు కారణం ఏంటో అని తెలుగు ఫిల్మ్ ఆడియన్స్ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. %ూశ్రీంశీ =ము౦% - స్టూడియోపై నింద.. వివరణ ఇచ్చిన సురేష్ ప్రొడక్షన్స్ టాలీవుడ్‌లో మరిన్ని సినిమాలు ఇలాంటి అందమైన ఫోటోలు, వీడియోలను షేర్ చేసిన ప్రతి సారి నెటిజన్స్ ముఖ్యంగా తెలుగు ప్రేక్షకులు ఈమెను మరిన్ని తెలుగు సినిమాల్లో చూడాలి అనుకుంటున్నారు. స్టార్ హీరోలతో ఈమెకు నటించే అవకాశాలు దక్కక పోవడం వల్లే ఆశించిన స్థాయిలో ఈమె కెరీర్ ముందుకు సాగలేదు అనేది కొందరి అభిప్రాయం. మొత్తానికి వేదిక ఇండస్ట్రీలో ముందు ముందు అయినా మరిన్ని ఆఫర్లు అందుకోవాలని ఆమె అందాన్ని అభిమానించే వారు అంటున్నారు. ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపుగా రెండు దశాబ్దాలు కావస్తున్నా ఇంకా హీరోయిన్‌గా కొనసాగుతుంది అంటే కచ్చితంగా ఆమె అందం కారణం అనుకోవచ్చు. వయసు పెరిగినా కొద్దీ మరింత అందంగా వేదిక కనిపిస్తుంది అనేందుకు ఈ బికినీ ఫోటోలు సాక్ష్యం అని మరికొందరు అంటున్నారు. మొత్తానికి వేదిక ఒక స్పెషల్ బ్యూటీ అని మరికొందరు తమ అభిమానంను చూపుతున్నారు.







# రాజు వెడ్స్ రాంబాయి.. ఓపెనింగ్స్ ఎలా ఉన్నాయంటే..

పూర్తిగా కొత్త నటీనటులు నటించిన ఈ చిత్రం, తొలి రోజునే సాలిడ్ ఎంట్రీ ఇచ్చి, ఇతర నోటెడ్ హీరోల సినిమాలకు గట్టి పోటీనిచ్చింది.




ఈ వారం థియేటర్లలో పోటీ మామూలుగా లేదు. చాలామంది నోటెడ్ హీరోల సినిమాలు లైన్ లో ఉన్నా, 'రాజు వెడ్స్ రాంబాయి' అనే చిన్న సినిమా మాత్రం సర్ప్రైజింగ్ ఓపెనింగ్స్ అందుకుని అందరి దృష్టిని ఆకర్షించింది. పూర్తిగా కొత్త నటీనటులు నటించిన ఈ చిత్రం, తొలి రోజునే సాలిడ్ ఎంట్రీ ఇచ్చి, ఇతర నోటెడ్ హీరోల సినిమాలకు గట్టి పోటీనిచ్చింది. ఈ చిన్న సినిమా ఓపెనింగ్స్ ఏకంగా 1.47 కోట్ల గ్రాస్ వసూలు చేయడం విశేషం. ఇది చిన్న సినిమాల కేటగిరీలో ఆశ్చర్యకరమైన నెంబర్ అని చెప్పాలి. కేవలం కలెక్షన్ మాత్రమే కాదు, సినిమాకి ఒక మంచి స్టార్ట్ ఇచ్చినట్లు అయింది. ఈ సక్సెస్ వెనుక మేకర్స్ ప్రమోషన్ అలాగే తీసుకున్న జాగ్రత్తలు కూడా చాలా హెల్ప్ అయ్యాయని అర్థమవుతోంది. ప్రేమ ఎంత ఖరీదైనది.. ఫ్రీ కార్ గిఫ్ట్ దర్శకుడు సాయిలు కంపాటి విసిరిన ఓపెన్ ఛాలెంజ్ బాగా వైరల్ అయిన విషయం తెలిసిందే. నెగెటివ్ టాక్ వస్తే అమీర్‌పేట్ సెంటర్‌లో అర్ధనగ్నంగా తిరుగుతానని ఆయన చేసిన సంచలన ప్రకటన, సినిమాకి కావాల్సినంత హైప్ క్రియేట్ చేసింది. ఈ బోల్డ్ స్టంట్ ద్వారానే ఈ సినిమాకు మీడియా బజ్ దొరికింది. ఈ విధంగా హైప్ క్రియేట్ చేయడంలో సాయిలు కంపాటి సక్సెస్ అయ్యారు. అలాగే తక్కువ టికెట్ ధరలు. ఈ వారం రిలీజ్ అయిన సినిమాల్లోకెల్లా దీని ధరలు చాలా తక్కువ. సింగిల్ స్క్రీన్లలో కేవలం 99, మల్టీప్లెక్స్‌లలో 105 రూపాయలకే టికెట్ ధరలు ఉండటంతో, ఆడియన్స్ ఇది ఒక వాల్యూ ఫర్ మనీ సినిమాగా భావించారు. ఈ స్మార్ట్ ప్రైసింగ్ వల్ల జనం టికెట్లు కొని థియేటర్లకు రావడానికి పెద్ద సానుకూల అంశంగా మారింది. చిన్న సినిమాకు వాల్యూమ్ ముఖ్యం కాబట్టి, ఈ నిర్ణయం అద్భుతంగా పనిచేసింది. అనుపమకు అలా అనడం నచ్చలేదా? ఈ సినిమా 2004లో ఖమ్మం వరంగల్ సరిహద్దుల్లో జరిగిన నిజ జీవిత ప్రేమకథ ఆధారంగా తెరకెక్కింది. కథలో ఉన్న ఎమోషనల్ డెప్త్ ఆడియన్స్ కు బాగా కనెక్ట్ అయ్యింది. క్లైమాక్స్‌లో వచ్చే షాకింగ్ ట్విస్ట్, ఉప్పెన సినిమా క్లైమాక్స్ మాదిరిగా గుండె గిల్లేలా ఉందని రివ్యూలు చెబుతున్నాయి. కంటెంట్ బలంగా ఉండటంతోనే ఈ ప్రమోషన్స్ వర్కవుట్ అయ్యాయి. అఖిల్ రాజ్ ఉద్దెమరి, తేజస్వీ రావు కొత్తవాళ్లైనా తమ పాత్రల్లో సమర్థవంతంగా నటించారు. ముఖ్యంగా చైతు జొన్నలగడ్డ పోషించిన విలన్ పాత్ర పెద్ద హైలైట్. ఈ క్యారెక్టర్ తన విలనిజంతో ఆడియన్స్‌ను బాగా టచ్ చేసింది. లిటిల్ హార్ట్స్ తో హిట్ కొట్టిన ఈటీవీ విన్ సంస్థ భాగస్వామ్యం కూడా ఈ సినిమాకు పెద్ద ప్లస్ అయింది. మొత్తానికి 'రాజు వెడ్స్ రాంబాయి'కి సాలిడ్ స్టార్ట్ అందించింది. ఇప్పుడు ఈ పాజిటివ్ మౌత్ టాక్ తో వీకెండ్ లో ఈ సినిమా ఇంకా ఎలాంటి కలెక్షన్స్ అందుకుంటుందో చూడాలి.

# 'ఎకో' సోషల్ మీడియా సౌండ్ బాగుందిగా..?



మలయాళంలో రిలీజైన ప్రతి సినిమాపై సినీ ప్రియుల స్పెషల్ ఫోకస్ ఉంటుంది. ముఖ్యంగా అక్కడ డిఫరెంట్ కాన్సెప్ట్ తో వచ్చే సినిమాలకు సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంటుంది. భాషతో సంబంధం లేకుండా మలయాళ సినిమాలను మెజారిటీ సినీ లవర్స్ ఇష్టపడతారు. అందుకే ఆ సినిమాలకు విపరీతమైన క్రేజ్ ఏర్పడుతుంది. మలయాళంలో ఒక సినిమా బాగుంది అంటే సోషల్ మీడియాలో ఆ మూవీపై స్పెషల్ డిస్కషన్ జరుగుతుంది. లేటెస్ట్ గా ఎకో అనే సినిమా గురించి సోషల్ మీడియాలో సౌండ్ వినపడుతుంది. ప్రేమ ఎంత ఖరీదైనది.. ఫ్రీ కార్ గిఫ్ట్ ఒక మంచి థ్రిల్లర్ ఎక్స్ పీరియన్స్.. దింజిథ్ అయ్యథాన్ డైరెక్ట్ చేసిన ఎకో సినిమాలో సందీప్ ప్రదీప్, వినీత్, బిను పప్పు, బైనా నటించారు. మిస్టరీ థ్రిల్లర్ గా వచ్చిన ఈ సినిమా నిన్న శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా చూసిన ఆడియన్స్ సర్ ప్రైజ్ అవుతున్నారు. ఒక మంచి థ్రిల్లర్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చిన సినిమా ఇదంటూ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. ఈ సినిమాతో పాటే పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన విలాయత్ బుద్ధ రిలీజైంది. సినిమాలో అతనొక స్మగ్లర్ గా నటించాడు. ఐతే ఈ సినిమా ట్రైలర్ చూసి చాలామంది పుష్పతో పోలుస్తూ కామెంట్ చేశారు. ఇక నిన్న రిలీజైన ఈ సినిమా ప్రేక్షకుల అంచనాలను అందుకోలేదు. ఐతే పోటీగా రిలీజైన ఎకో మాత్రం అంతటా పాజిటివ్ రివ్యూస్ తెచ్చుకుంది. అనుపమకు అలా అనడం నచ్చలేదా? విలాయత్ బుద్ధా మిస్ ఫైర్.. పృథ్వీరాజ్ సినిమాతో పోటీ పడి మరీ ఆయన మీద విజయం సాధించారు ఎకో మూవీ టీం. ఐతే కొన్నిసార్లు చిన్న సినిమాలు కూడా స్టార్ సినిమాల మీద సత్తా చాటుతుంటాయి. పృథ్వీరాజ్ చేసిన విలాయత్ బుద్ధా ప్రయత్నం మిస్ ఫైర్ అయినట్టే అని తెలుస్తుంది. మలయాళంతో పాటు తెలుగులో కూడా క్రేజీ ప్రాజెక్ట్ లు చేస్తున్నాడు పృథ్వీరాజ్ సుకుమారన్. ఇప్పటికే ప్రభాస్ సలార్ లో వరద రాజ మన్నార్ రోల్ లో మెప్పించిన ఆయన నెక్స్ట్ సూపర్ స్టార్ మహేష్ వారణాసిలో కుంభ రోల్ లో అదరగొట్టబోతున్నారు. ఎకో డైరెక్టర్ దింజిత్ అయ్యథాన్ తన ఫస్ట్ సినిమా అమ్మినిప్పిల్లా తో ఇంప్రెస్ చేశాడు. 2019లో ఫస్ట్ సినిమా చేసిన ఈ డైరెక్టర్ లాస్ట్ ఇయర్ కిష్కింద కాండం తో సూప హిట్ అందుకున్నాడు. థ్రిల్లర్ సినిమాలతో అతని స్ట్రెంత్ చూపిస్తున్న దింజిథ్ లేటెస్ట్ గా ఎకో సినిమాతో కూడా తన మార్క్ చూపించాడు. ముఖ్యంగా పృథ్వీరాజ్ సినిమాతో రిలీజ్ చేసి యునానిమస్ పాజిటివ్ టాక్ తెచ్చుకోవడం అంటే ప్రశంసించాల్సిన విషయమే.

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559